నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

బుధవారం | అక్టోబర్ 02, 2024 | www.navatelangana.com

ఫీల్డ్ రెస్పాన్స్ అధికారికి ఉత్తమ అవార్డు

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి మునగాల నాగిరెడ్డి ఉత్తమ అధికారి అవార్డు అందుకున్నారు. ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దినసరి సీతక్క చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. మునగాల నాగిరెడ్డి ప్రస్తుతం ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్‌గా నల్లగొండ కలెక్టర్ కార్యాలయంలో సేవలను అందిస్తున్నారు.

నేడు ఎంగిలిపూల బతుకమ్మ..

నవతెలంగాణ - చండూరు





తెలంగాణ ఆడబిడ్డలు భక్తి శ్రద్ధలతో సంబరంగా జరుపుకునే పండుగ బతుకమ్మ. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు జీవన విధానానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగ వేళ తొమ్మిది రోజుల పాటూ తెలంగాణ వ్యాప్తంగా ఊరూ వాడా ఎక్కడ చూసినా సందడే ఉంటుంది. చిన్నా, పెద్దా వేడుకల్లో పాల్గొంటారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఒకచోట పెట్టి అందరూ కలసి ఆడిపాడుతారు. నేటినుండి ప్రారంభమయ్యే వేడుకలు తొమ్మిది రోజుల పాటూ వైభవంగా సాగి ఈ నెల 10తో ముగుస్తాయి.

తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ ఇలా..

మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ ,.రెండోవ రోజు అటుకుల బతుకమ్మ, మూడోవ రోజు ముద్దపప్పు బతుకమ్మ, నాలుగో రోజు నానేబియ్యం బతుకమ్మ ఆడతారు. ఐదో రోజు అట్ల బతుకమ్మ ,ఆరో రోజు అలిగిన బతుకమ్మ, ఏడో రోజు వేపకాయల బతుకమ్మ ,ఎనిమిదో రోజు వెన్నముద్దల బతుకమ్మ ,తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మ ఆడిపాడుతారు. బతుకమ్మలను గడిచిన రోజుల కన్నా పెద్ద పరిమాణంలో తయారు చేస్తారు. ఆఖరి రోజు కావడంతో సంబరాలు అంబరాన్నంటుతాయి.ఆడిపాడిన తర్వాత బతుకమ్మలను తీసుకెళ్లి చెరువుల్లో నిమజ్జనం చేస్తారు.

మహిళ సంఘాల పొదుపు డబ్బులు...

రూ.50లక్షలు స్వాహా..

- చిట్యాల ఎస్‌బీఐ వినియోగదారుల సేవా కేంద్రంలో రెండేండ్లుగా ఖాతాలో జమ చేయకుండా వాడుకున్న వైనం
- ప్రశ్నించిన మహిళల ఖాతాలోకి వాయిదాల రూపంలో తిరిగి డబ్బులు
- రికార్డులు మాయం
- అధికారులకు తెలిసి న్నప్పటికీ చర్యలు నిల్
- నెల రోజులుగా బ్యాంకుల చుట్టూ తిరుగుతున్న మహిళా సంఘాల సభ్యులు

స్వయం సహాయక సంఘాల పొదుపు రుణాల సొమ్ము రూ.50 లక్షలు వినియోగదారుల సేవా కేంద్రం నిర్వాహకుడు స్వాహా చేశాడు. రెండేండ్ల పాటు చిట్యాల, నార్కట్ పల్లి మండలాల మహిళా సంఘాల పొదుపు రుణం డబ్బులను బ్యాంకు ఖాతాల్లో జమ చేయకుండా వినియోగదారుల సేవా కేంద్రం యజమాని కాజేశాడు. ఈ ఘటన చిట్యాల ఎస్‌బీఐ వినియోగదారుల సేవా కేంద్రంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

నవతెలంగాణ-నల్లగొండ ప్రతినిధి

చిట్యాల పట్టణంలో గల ఎస్‌బీఐ బ్యాంకు వినియోగ దారుల సేవా కేంద్రంలో చిట్యాల, మండలం ఆరెగూడెం, నార్కట్ పల్లి మండలం మండ్ర, తిరుమలగిరి గ్రామాల్లో ఉన్న మహిళా సంఘ ల సభ్యులు పొదుపు ఖాతాల్లో తమ డబ్బులను బ్యాంకులో జమ చేసుకుంటున్నారు. ఇదే క్రమంలో 2022లో బ్యాంకు నుంచి ఉపాధి పెంచుకోవడం కోసం మాండ్ర గ్రామానికి చెందిన శివశంకర్ సమ భావన సంఘం, అభాంజనేయ సమ భావన సంఘం, ఆదర్శ సమ భావన సంఘం, ఉమాదేవి సమాన సంఘం, అరుంధతి సంఘం, కనకదుర్గ సమ భావన సంఘం, ఇందుమతి సమ భావన సంఘం, ఆయా సంఘాల స్థాయిని బట్టి నిబంధనల ప్రకారం రూ.50 లక్షల రూపాయల వరకు రుణాలు పొందారు.

ఎస్‌బీఐ వినియోగదారుల సేవా కేంద్రంలో రెండు సంవత్సరాలుగా.. ఖాతాలో జమ చేయకుండా వాడుకున్న వైనం..

రుణాలు పొందిన మరుసటి నెల నుంచి నెలవారీగా పొదుపుతో పాటు రుణం తీసుకున్న డబ్బులను మహిళా సంఘాల సభ్యులు వాయిదా రూపంలో చెల్లిస్తూ వచ్చారు. బ్యాంకులో వినియోగదారులు ఎక్కువ మంది ఉంటారని ఇబ్బంది కలుగుతుందని సేవా కేంద్రంలో డబ్బులు చెల్లించాలని బ్యాంకు మేనేజర్ సూచన మేరకు సర్వీస్ పాయింట్ లో డబ్బులు చెల్లిస్తున్నారు. సర్వీస్ పాయింట్ యజమాని ఆ సంఘాల లీడర్ల దగ్గర నుంచి డబ్బులు తీసుకుని కేవలం రిజిస్టర్లో నమోదు చేసుకొని రసీదు ఇవ్వకుండా సాంకేతికంగా ఇబ్బందులు ఉన్నాయి మళ్లీ నెల రసీదు తీసుకోవాలని సూచిస్తూ కాలాన్ని గడిపేశాడు. దీంతో రెండు సంవత్సరాల పాటు తమ జమ చేసిన డబ్బులు అకౌంట్ లో జమ కాలేదని, తాము తీసుకున్న రుణం డబ్బులు చెల్లించినప్పటికీ ఖాతాలో నుంచి అప్పు తగ్గలేదని చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామానికి చెందిన కొంతమంది మహిళా సభ్యులు సర్వీస్ పాయింట్ నిర్వాహకులు వెంకటేష్ ను నిలదీశారు. బ్యాంకు మేనేజర్ కు ఫిర్యాదు చేశారు. అప్పుడు అలా వ్యవహారం బయటకు వచ్చింది. దీంతో తేరుకున్న బ్యాంక్ అధికారులు సర్వీస్ పాయింట్ నిర్వాహకులు వెంకటేష్ ను విచారించారు. వాస్తవంగానే రెండు సంవత్సరాలుగా ఖాతాలో జమ చేయకుండా సొంతానికి వాడుకున్నట్లు ఒప్పుకున్నాడు. ఏ సంఘం వారు నెలనెలా చెల్లించింది ఎంత? వెంకటేష్ వాడుకున్నది ఎంత? తేల్చడానికి బ్యాంక్ అధికారుల దగ్గర ఎలాంటి ఆధారాలు లేవు.

ప్రశ్నించిన మహిళల ఖాతాలోకి వాయిదాల రూపంలో తిరిగి డబ్బులు..

చిట్యాల నార్కట్ పల్లి మండలానికి చెందిన మహిళా సంఘాల సభ్యులు తమ పొదుపుతో పాటు తీసుకున్న రుణాన్ని ఖాతాలో జమ చేసిన డబ్బులు తమ ఖాతాలో జమ చేయాలని చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామానికి చెందిన మహిళా సంఘాల సభ్యులు బ్యాంకు మేనేజర్ కు సర్వీస్ పాయింట్ నిర్వాహకుడు వెంకటేష్ కు నిలదీయడంతో తాను వాడుకున్నది



వాస్తవమేనని వాయిదాల పద్ధతిలో అకౌంట్లో జమ చేస్తానని బ్యాంకు మేనేజర్ తో ఒప్పందం చేసుకొని ఆరెగూడెం గ్రామం సంఘాల ఖాతాలోకి 30 లక్షల రూపాయలు జమ చేశారు. అదేవిధంగా నార్కట్ పల్లి మండల పరిధిలోని మాండ్ర గ్రామానికి చెందిన అభాంజనేయ, ఆదర్శ,, రామలింగేశ్వర, అరుంధతి, సంఘాల ఖాతాలలో కొంతమేరకు తగ్గించుకుని డబ్బులు జమ చేశాడు.

ఇంకా తేలని పద్దులెన్నో..

మండ్ర గమానికి చెందిన శివశంకర్ సమ భావన సంఘం కు నాలుగు లక్షలు, కనకదుర్గ సమ భావన సంఘానికి లక్ష రూపాయలు, మహాలక్ష్మి సంఘానికి 40 వేలు, ఇందుమతి సంఘానికి 70 వేల రూపాయలు ఇంకా చెల్లించాల్సి ఉంది. తాము డబ్బులు చెల్లించినట్టు ఏమైనా ఆధారాలు ఉన్నాయా? అని మహిళా సంఘాల సభ్యులకు దబాయించడం కొసమెరుపు. అవసరమైతే సీసీ కెమెరా ఫుటేజ్ లు పరిశీలించుకోండి అని సిడిఆర్ తీసి ఇవ్వడం మరో విశేషం. సీసీ కెమెరా సిడిఆర్లో కేవలం 20 రోజుల డేటా మాత్రమే ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు.

రికార్డు లు మాయం....

బ్యాంకు ఖాతాదారులకు నాణ్యమైన సేవలు అదించేందుకు బ్యాంకు యాజమాన్యం వినియోగదారులకు అనుగుణంగా సర్వీస్ పాయింట్లను ప్రవేశపెట్టారు. ఖాతాలో జమ చేయడం, ఖాతాలో ఉన్నా డబ్బులను ఏటీఎం కార్డుతో పని లేకుండా కేవలం ఆధార్ కార్డు ద్వారా తీసుకునే విధంగా అవకాశాలు కల్పించారు. ఇందులో భాగంగా మహిళా సంఘాల సభ్యులు తమ పొదుపుతో పాటు పొందిన ఋుణం వాయిదాలను సర్వీస్ పాయింట్ లో చెల్లిస్తున్నారు. సర్వీస్ పాయింట్ నిర్వాహకులు డబ్బులు తీసుకొని రసీదు ఇవ్వాల్సి ఉంటుంది. .అదేవిధంగా రికార్డులో ఎవరు డబ్బులు వేస్తున్నారు, ఎవరు డబ్బులు తీసుకుంటున్నారు అనే విషయాలను రిజిస్టర్లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. అలా నమోదు చేసిన 2023 సంవత్సరం రిజిస్టర్ రికార్డును వర్షానికి తడిసిపోయిందని పారేసినట్లు నిర్వాహకుడు వెంకటేష్ అధికారులను బుఖాయించి తప్పించుకుంటున్నాడు. అటు రసీదులు లేక, రికార్డులు లేకపోవడంతో మహిళ సంఘాల బాధ్యులు డబ్బులు జమ చేయలేదని వారిదే తప్పన్నట్టు సంఘాల సభ్యుల మధ్య ఘర్షణకు కారణం అవుతున్నారు.

అధికారులకు తెలిసి న్నప్పటికి. వినియోగదారుల సేవా కేంద్రంపై చర్యలు నిల్

బ్యాంకు వినియోగదారుల సేవా కేంద్రం నిర్వాహకులు వెంకటేష్ ఖాతాదారుల సొమ్మును పక్కదారి పట్టించినట్లు బట్టబయలు అయినప్పటికీ ఉన్నత స్థాయి అధికారులకు తెలియజేయడం, పోలీస్ శాఖకు ఫిర్యాదు చేయడం కానీ, చేయకపోగా యదేచ్ఛగా వెంకటేష్ సేవలందించే విధంగా సర్వీస్ పాయింట్ నిర్వాహకునిగా కొనసాగుతున్నాడు. అతనిపై ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏంటి? డబ్బులను వాడుకున్న వ్యవహారంలో బ్యాంకు అధికారుల, మహిళా సమాఖ్య ఏపీ ఒ ల హస్తం కూడా ఉందా? అని మహిళా సంఘాల సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మహిళా సమైక్య అధికారులు, బ్యాంక్ అధికారులు చూసి చూడనట్లు చేస్తున్న వ్యవహారంపై మండిపడుతున్నారు

నెల రోజులు గా బ్యాంకుల చుట్టూ మహిళా సంఘాల సభ్యులు..

చిట్యాల ఎస్బిఐ బ్యాంకులో ఉన్న ఖాతాదారులు మహిళా సంఘాల సభ్యులు తమ చెల్లించిన డబ్బులు ఖాతాలో జమ కాలేదని, తాము జమ చేసిన డబ్బులను లెక్క తేల్చాలని నెల రోజులుగా ఎస్‌బీఐ బ్యాంకు చుట్టూ అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అయినప్పటికీ ఇటు మహిళా సమైక్య అధికారులు కానీ బ్యాంక్ అధికారులు కానీ పూర్తిస్థాయిలో స్పందించి వారి ఖాతాలలో డబ్బులు జమ చేయించడం, అతనిపై చర్యలు తీసుకోవడం చేయడం లేదు.

ఆధారం తెచ్చుకోమని సిడిఆర్ చేతికి ఇచ్చారు.

నగురు మంజుల.శివశంకర్ మహిళ సంఘం అధ్యక్షురాలు మాండ్ర గ్రామం నార్కట్ పల్లి మండలం



2016 సంవత్సరం నుంచి శివశంకర్ సమభవన మహిళా సంఘాన్ని స్థాపించుకుని పొదుపు చేసుకుంటున్నాం. ఈ క్రమంలో 2022లో సెప్టెంబర్ 15న ఆరు లక్షల రూపాయలు సంఘ సభ్యుల తీర్మానం ప్రకారం బ్యాంకు నుండి అప్పుగా తీసుకున్నాం. నవంబర్ నెల నుంచి ప్రతినెల రూ.3000 పొదుపు, రూ. 24 వేల అప్పు వాయిదాలను బ్యాంకులో చెల్లించడం మొదలుపెట్టాం. ఖాతాలో డబ్బులు జమ చేయకుండా మీరు ఎవరు కూడా బ్యాంకుకు రాలేదని డబ్బులు చెల్లించలేదని చెల్లిస్తే రసీదులు ఏవి? అని మీరు వచ్చినట్లు సీసీ కెమెరాల ద్వారా రికార్డు అవుతుంది. సీడీఆర్ ను తీసుకెళ్లి మీరు వచ్చినట్లు ఆధారాలు తెచ్చుకోండి మీ డబ్బులు మీ ఖాతాలో వేస్తాను అని సిడిఆర్ చేతికి ఇచ్చారు. 24 వేల రూపాయలు అప్పు చెల్లిస్తే ఒక నెలలో 14000, మరొక నెలలో 20000 జమ చేసినట్లు స్టేట్మెంట్ ద్వారా తెలిసింది. దీంతో తమ డబ్బులు పక్కదారి పట్టినట్టు అర్థమై వారిని ప్రశ్నించినాఅధికారులను ఆశ్రయించిన పట్టించుకోవడం లేదు. మహిళా సంఘం సభ్యుల మధ్య ఘర్షణకు దారితీసింది అని కన్నీరు మున్నీరు అవుతుంది. తాము చెల్లించిన డబ్బులు ఖాతాలో జమ చేయాలి.

సర్వీస్ పాయింట్ లింకును తొలగించాం

ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్ ప్రసాద్

సర్వీస్ పాయింట్ నిర్వాహకులు వెంకటేష్ మహిళా సంఘాల డబ్బులు వాడుకున్న విషయం వాస్తవంగానే జరిగింది. అతని నుంచి దాదాపుగా రూ.50 లక్షల వరకు రికవరీ చేశాం. ఎస్‌బీఐకి సంబంధం లేకుండా 20 రోజుల క్రితమే లింకులు తొలగించాం. అతనిపై ఎలాంటి కేసును నమోదు చేయలేదు.

పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

- మిర్యాలగూడ ఏరియాస్పత్రిని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. మంగళవారం స్థానిక మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిని ఆయన సందర్శించి అక్కడ రోగులకు అందుతున్న వైద్యం గురించి హాస్పటల్ సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ చుట్టుపక్కల జనాభా రోజురోజుకు పెరుగుతూ వైద్యం కోసం వచ్చే వారి సంఖ్య పెరుగుతున్నటువంటి పరిస్థితులలో ఆసుపత్రిలో వైద్యుల, నర్సుల పోస్టులు ఖాళీగా ఉంచకుండా వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆస్పత్రికి వచ్చే పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించే విధంగా ఆస్పత్రులో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈమధ్య కిడ్నీ పేషెంట్లు డయాలసిస్ రోగులు ఎక్కువ మొత్తంలో వస్తున్నటువంటి ఈ పరిస్థితులలో డయాలసిస్ మిషన్లను పెంచే ప్రయత్నాలు చేయాలన్నారు. రోగులకు అందించే ఆహారం, నీళ్ల విషయలో నాణ్యతను పాటించాలని కోరారు. ఆస్పత్రి ఆవరణ మొత్తం పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సమావేశాలు తరచుగా నిర్వహించి సౌకర్యాలపై చర్చించాలన్నారు ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బీకార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, డా.మల్లు గౌతంరెడ్డి, వినోద్ నాయక్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జమిలీ ఎన్నికలు రాజ్యాంగ విరుద్ధం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ- చిట్యాల



కేంద్రంలోని మోడీ బీజేపీ ప్రభుత్వం ఒకే భాష, ఒకే ఎన్నిక అనే నినాదంతో జమిలీ ఎన్నికలు నిర్వహించాలని ఆర్డినెన్సు తీసుకురావటం రాజ్యాంగ విరుద్ధమని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి విమర్శించారు. మండలంలోని వెలిమినేడు గ్రామంలో మంగళవారం జరిగిన నిర్వహించిన ఆ పార్టీ గ్రామ శాఖ మహాసభలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను హరించడానికి,ఆర్ఎస్ఎస్ విధానాన్ని ముందుకు తెస్తూ బీజేపీ ప్రభుత్వం బలవంతంగా జమిలీ ఎన్నికలను తెరమీదకు తీసుకు వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.పార్లమెంట్, శాసనసభలతోపాటు సర్పంచ్, జెడ్పీటీసీమెంబర్‌తో సహా ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలనే ప్రభుత్వ యోచనను సీపీఐ(ఎం) తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. ఆ పార్టీ సీనియర్ నాయకులు బొంతల చంద్రారెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై పన్నుల భారాలు మోపడానికి పోటీపడుతున్నాయన్నారు.రైతుల రుణమాఫీ, రైతు భరోసా విషయంలో స్పష్టమైన వైఖరిని ప్రభుత్వం ప్రజలకు వివరించాలని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.పార్టీ జెండాను సీనియర్ నాయకులు గడ్డం దశరథ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మాజీ పాల సంఘం చైర్మన్ సుర్కంటి మోహన్ రెడ్డి, మేడి యాదయ్య, అంతటి నర్సింహా తదితరులు తిరిగి పార్టీలోచేరగా వారికి ఎర్రకండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నెలికంటి నర్సింహా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యమల్లం మహేష్, జిట్ట సరోజ,రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు కత్తుల లింగస్వామి, వివిధ ప్రజా సంఘాల నాయకులు దేశబోయిన సరస్వతి, అరూరి శంభయ్య, సుర్కంటి బుచ్చిరెడ్డి,మామిడి రాములు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుల్లేని సమాజం ఉండదు

- అదనపు కలెక్టర్ పూర్ణ చంద్ర

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



వయో వృద్ధులు లేని సమాజం ఉండదని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర అన్నారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవానికి అయన ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పెద్దల దినోత్సవం జరుపుకున్నంత మాత్రాన సరిపోదని, వారికి సరైన విలువ, గౌరవాన్ని ఇచ్చినప్పుడే అది సార్థకమవుతుందన్నారు. వయో వృద్ధుల సంక్షేమానికి సంబంధించి 2007లో వచ్చిన చట్టం కొద్దిపాటి మాత్రమే ఉపశమనం కల్పించిందని చెప్పారు. జిల్లాలో వయవృద్ధులకు సంబంధించి 280 కేసులు నమోదయాయని, వాటిని త్వరగా పరిష్కరించాలని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన వయోవృద్ధులను సన్మానించారు. వయో వృద్ధుల జిల్లా అసోసియేషన్ తరఫున స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ను, అతిథులను సన్మానించారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ ఎస్ పి రాములు నాయక్, జిల్లా సంక్షేమ అధికారి సక్కుబాయి, డిఆర్డిఏ అడిషనల్ పిడి శారద, వయోవృద్ధుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున రావు తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వయో వృద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ డిప్యుటేషన్‌పై వెళ్లిన ఉపాధ్యాయునిపై గ్రామస్తుల ఆగ్రహం

- ఉపాధ్యాయుడుని తిరిగి రప్పించాలని పాఠశాలకు తాళం వేసిన శిల్గాపురం గ్రామస్తులు

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్



మండల పరిధిలోని శిల్గాపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు కె. సీతారాం రావు అక్రమంగా మరో పాఠశాలకు డిప్యుటేషన్ పై వెళ్లడం పట్ల గ్రామస్తులు మంగళవారం పాఠశాల ఎదుట ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని సంవత్సరాలుగా ఈ పాఠశాలలో ఉన్నతమైన విద్యాబోధన చేస్తున్నారని, ప్రైవేట్ పాఠశాలలకు పంపకుండా విద్యార్థులను తల్లిదండ్రులు ఈ పాఠశాల పంపిస్తున్నారు.ప్రస్తుతం పాఠశాలలో 93 మంది విద్యార్థులు చదువుతున్నారు.మూడు ఉపాధ్యాయ పోస్టులు ఉన్నాయి . ఇటీవల బదిలీలలో నూతనంగా పాఠశాలకు వచ్చిన కె.సీతారాం రావు ఈ పాఠశాలలో నుండి జీతం పొందుతూ టౌన్‌కు దగ్గరలోని పాఠశాలలో అక్రమంగా డిప్యుటేషన్‌పై వెళ్లారని,90కి పైగా విద్యార్థులకు ఇద్దరు మాత్రమే రెగ్యులర్ ఉపాధ్యాయులు పనిచేయడం పట్ల గ్రామస్తులు అసహనం వ్యక్తం చేశారు. ఈ పాఠశాలలో పనిచేయాల్సిన ఉపాధ్యాయుడు,ఈ పాఠశాలకు తిరిగి వచ్చేవరకు పోరాటం ఆపమని , పాఠశాల గేటుకు తాళం వేసి మండల విద్యాధికారికి ఫోన్ చేశారు. దీనిపై ఎంఈఓ శ్రీనివాస్ స్పందించి త్వరలోనే ఉపాధ్యాయుడిని తిరిగి రప్పిస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు పాఠశాల గేటు తీశారు.ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ అక్రమ డిప్యుటేషన్‌పై వెళ్లిన ఉపాధ్యాయున్ని తిరిగి రప్పించడమో లేదా మరో రెగ్యులర్ పోస్ట్ మంజూరు చేసి,ఒక ఉపాధ్యాయుడిని పాఠశాలలో ఏర్పాటు చేయడమో చేయాలని గ్రామస్తులు అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వల్లందాస్ వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి శీనయ్య,ఉపేందర్,పిట్టల శంకర్, కోటేషం,బుచ్చిబాబు, వల్కి భిక్షం,ముత్తయ్య ప్రభావతి, కల్పన, వసంత,శాంతకుమారి పాల్గొన్నారు.

ట్రస్మా రాష్ట్ర గౌరవాధ్యక్షునిగా కందాల పాపిరెడ్డి

నవతెలంగాణ -నకిరేకల్



ట్రస్మా రాష్ట్ర గౌరవాధ్యక్షునిగా ఏవీఎం విద్యాసంస్థల అధినేత కందాల పాపిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక ఏవిఎం విద్యాసంస్థల ఆవరణలో విద్యాసంస్థల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని , విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

దేవరకొండ ,మునుగోడు నియోజకవర్గాలకు సాగు, తాగునీరు అందించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారీ ఐలయ్య



నవతెలంగాణ- దేవరకొండ

నిత్యం కరువు కాటకాలకు నిలయమైన దేవరకొండ మునుగోడు ప్రాంతాలకు సాగునీరు తాగునీరు అందించే ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలనిసీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం దేవరకొండ పట్టణములోని బంజారా కాలనీ ,ఎన్టీఆర్ నగర్ ఏరియాలలో జరిగిన పార్టీ మహాసభలలో పాల్గొని మాట్లాడారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుండి పాలకుల నిర్లక్ష్యం మూలంగా దేవరకొండ మునుగోడు ప్రాంతాలలోని భూములన్నీ సాగునీరు లేక బీడు భూములుగా మారాయన్నారు. రెండు ప్రాంతాల్లోని ప్రజలు ఫ్లోరైడ్ మూలంగా అంగవైకల్యంతో అనారోగ్యంతో జీవనం గడుపుతున్నారని పేర్కొన్నారు.కరువు పీడిత ప్రాంతాలుగా దేశంలోనే మునుగోడు అగ్రభాగాన ఉందని , వెంటనే సంబంధిత ప్రాజెక్టులను పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజలను ఆదుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అనంతరం బంజారా కాలనీ శాఖ కార్యదర్శిగా మైనం నరసింహ, ఎన్టీఆర్ నగర్ ఏరియా కార్యదర్శిగా ఎండి రహీం ను ఎన్నుకున్నారు. మహాసభలలో మండల కార్యదర్శి నల్లా వెంకటయ్య , బిజిలీ లింగయ్య ఓ .యాదగిరి, యండి రహీం, నాగటి నాగరాజు, బుడిగ వెంకటేశం, ఖమ్మపాటి అంజి, మైనం నరసింహ ,కూరాకుల గోపయ్య ,యాదమ్మ ముత్యాలు ,వెంకటమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

పోరాటాల ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారం

- సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శివర్గ సభ్యురాలు కందాల ప్రమీల

నవతెలంగాణ-శాలిగౌరారం



పోరాటాల ద్వారానే ప్రజా సమస్యలను పరిష్కారమవుతాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందాల ప్రమీల అన్నారు. మంగళశారం మండలంలోని బండమీది గూడెం గ్రామంలో పార్టీ గ్రామ శాఖ మహాసభ చలకాని మల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజల జీవితాల్లో మార్పు రావాలని వారికి దేశ సంపదలో సమాన వాటా దక్కాలంటే పోరాటాలే మార్గమన్నారు.ఎన్నికల ప్రచార సభ నాయకులు బండమీది గూడెం నుండి ఊట్కూర్ వరకు గల రోడ్డు గుంతలుగా మారి కనీసం మోటార్ సైకిల్ పై కూడా వెళ్లలేని పరిస్థితి ఉందన్నారు. నాయకులు వెంటనే స్పందించి రొడ్డును బాగుచేయించాలన్నారు. లేని యడల ప్రజల ఆగ్రహ ఆవేశాలకు గురి కాక తప్పదని హెచ్చరించారు. అనంతరం శాఖ నూతన కార్యదర్శి గా అన్నెబోయిన కిరణ్‌ను సహాయ కార్యదర్శి గా బుర్రే సతయ్య లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మక్కా బుచ్చి రాములు, కల్లూరి లింగయ్య సైదుల శీను ,గుండాల సత్య నారాయణ పాల్గొన్నారు.

బతుకమ్మ స్ఫూర్తితో ఆడపిల్లల్ని బతకనిద్దాం

- బాలికల కళాశాల ప్రిన్సిపాల్ సుధారాణి



నవతెలంగాణ- నల్లగొండ కలెక్టరేట్

బతుకమ్మ స్ఫూర్తితో ఆడపిల్లల్ని బతకనిద్దామని బాలికల కళాశాల ప్రిన్సిపల్ సుధారాణి అన్నారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ, ఐద్వా, డీవైఎఫ్ఐ, యూటీఎఫ్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లల్ని పుట్టనిద్దాం, బతకనిద్దాం, ఎదగనిద్దాం, చదవనిద్దాం అనే కాన్సెప్ట్‌తో ప్రభుత్వ జూనియర్ కళాశాల బతుకమ్మ ప్రోగ్రాం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించడం సంతోషకరమన్నారు. నేటి సమాజంలో ఆడపిల్లలను కడుపులోనే భ్రూణ హత్యలు చేసేటి దౌర్భాగ్యమైన సమాజంలో మనందరం బతుకుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో స్త్రీ లేకపోతే సమాజం సృష్టి మనగడే అంతమైపోతుందని అన్నారు. మహిళలు అంటే వంటింటి కుందేలు కాదని ఆనాడే రజాకారులకు తరిమికొట్టిన మల్లు స్వరాజ్యం పుట్టిన గడ్డ నల్గొండ జిల్లా అని గుర్తు చేశారు. మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో విద్యార్థులు ఆకతాయిల పట్ల అప్రమత్తంగా ఉండాలని వారు చూపిన తెగువ, చేసిన సేవలను ఈ బతుకమ్మ సాక్షిగా నెమరు వేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు వరలక్ష్మీ, జిల్లా నాయకురాలు కొండ అనురాధ, తుమ్మల పద్మ, భూతం అరుణ, గోవర్ధన, ఎం. వరుణ, పుష్ప ఉమ, మంజుల, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కుంచం కావ్య, వజ్జ స్పందన, జిల్లాఅధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్, చందు, కిరణ్, నవదీప్,రావణ్ సాయి, జెలేందర్ పాల్గొన్నారు.



హాలియా : ఎస్ఎఫ్ఐ, ఐద్వా హాలియా కమిటీలఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు . అనంతరం మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శి నల్లబెల్లి జగదీష్ కోరే రమేష్ ఐద్వ జిల్లా సహాయ కార్యదర్శి కారం పూడి ధనమ్మ మాట్లాడారు. ఆడపిల్లలను మగవారితో సమానంగా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన విద్యావంతుల పైన ఉందన్నారు.ఈ కార్యక్రమంలో నల్లబెల్లి జగదీష్, గోపి, వర్షిత్ సింధు, అంజలిపాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

చిట్యాల : వయో వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం మున్సిపాలిటీ కేంద్రంలోని ఠాగూర్ విద్యాలయంలో పలువురు వృద్ధులను సన్మానించారు. అదేవిధంగా వారికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పెద్ది నరేందర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పెద్ది పద్మ, నమ్ముల ఆనందకుమార్, షేక్ షమీం, జుబేదా, స్వాతి, ధనలక్ష్మి, ఎస్ జ్యోతి, ఆర్ రమాదేవి, కే మౌనిక, సిహెచ్ ప్రసన్న, ఎస్ కీర్తి, ఆసియా, ఎస్ మాధవి పాల్గొన్నారు.

త్రిపురారం : ఉద్యోగులు తమ ఉద్యోగ కాలంలో అనేక ఇబ్బందులు, ఒత్తడులకు గురౌతరని వారి శేష జీవితాన్ని కుటుంబానికి కేటాయించి సుఖసంతోషాలు పొందాలని ఎంఈఓలు రమావత్ రవి నాయక్, వెంకన్న నాయక్ లు కోరారు.మంగళవారం చెన్నాయి పాలెం ఉన్నత పాఠశాలలో ఆఫీస్ సభార్డినేట్ ధనావత్ వాలు పదవీ విరమణ కార్యక్రమంలో అయన మాట్లాడారు. అనంతరం శాలువ,పూల దండతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సైదిరెడ్డి,గోపి,గౌతమ్, సత్యనారాయణ,సైదయ్య, నరసింహ స్వామి,లక్ష్మి,మాలోత్ దశరథ్ నాయక్,శ్రీనివాస్, విజయలక్ష్మి,ఝాన్సి,నరేందర్,లలిత, నీలిమ,తదితరులు పాల్గొన్నారు.

2
నవతెలంగాణ
సూర్యాపేట
బుధవారం | అక్టోబర్ 02, 2024 | www.navatelangana.com

తాగునీటి కోసం బిందెలతో రోడ్డెక్కిన మహిళలు



నవతెలంగాణ-నేరేడుచర్ల

తమకు తాగునీటి సమస్యను తీర్చాలంటూ మండలంలోని దిర్శించర్ల గ్రామంలో మంగళవారం జాన్ పహాడ్ రోడ్డు ప్రధాన రహదారిపై మహిళలు ఖాళీ బిందెలతో బైఠాయించి ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ఎన్టీఆర్ నగర్ (దుబ్బల మీద) గత 15 రోజులుగా నల్ల నీళ్లు రావట్లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. గత ఆరు నెలలుగా పలుమార్లు ఇదే సమస్య ఎదుర్కొన్నామన్నామని, నీటి సదుపాయం లేక పలుమార్లు పంచాయతీ కార్యదర్శి కి విన్నవించిన పట్టించుకోలేదని మహిళలు మండిపడ్డారు. వెంటనే పంచాయతీ కార్యదర్శి నీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గతంలో కూడా ఇలాంటి సమస్య ఉత్పన్నమైందని, ఈ నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. దీంతో పంచాయతీ కార్యదర్శి రమాదేవి వచ్చి వారితో మాట్లాడి 2 రోజులలో మోటారు రిపేరు చేసి నీళ్లు అందిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

'పేదల ఇండ్లపై రాజకీయం సరికాదు'

నవతెలంగాణ-కోదాడ టౌన్



పేదల ఇండ్లపై రాజకీయం సరైనది కాదని బాలాజీ నగర్‌లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు మౌలిక సదుపాయాలు కల్పించి ప్రభుత్వం లబ్ధిదారులకు కేటాయించాలని బీఆర్ఎస్ పార్టీ కోదాడ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్ అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మాట్లాడారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను గత ప్రభుత్వంలో అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి డ్రా పద్ధతిలో పారదర్శకంగా అర్హులైన పేదలకు కేటాయించామని ప్రభుత్వం ఇప్పటికైనా మౌలిక సదుపాయాలని కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గట్ల కోటేశ్వరరావు, చింతల నాగేశ్వరరావు, యూత్ అధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్, అబిదర్ నాయుడు, చలిగంటి వెంకట్, గొర్రె రాజేష్, దొంగరి శ్రీనివాస్, బచ్చలకూరి నాగరాజు, అబ్బు బకర్, మజాహార్, ఆరిఫ్, కాసాని మల్లన్న, ఖాజా, నిసర్ పాల్గొన్నారు.

కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్



కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తు, పేదలను విస్మరిస్తున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి విమర్శించారు. మంగళవారం అనంతగిరి మండలం అమీనాబాద్ గ్రామంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు సాదే కోటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన పార్టీ అనంతగిరి మండల మూడవ మహాసభకు ఆయన హాజరై మాట్లాడారు. కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు పెద్దలకు అనుకూల మైనటువంటి నిర్ణయాలు చేస్తూ పేదలను విస్మరిస్తున్నారని విమర్శించారు. దేశంలోని మతోన్మాద శక్తులు బీజేపీ దాని అనుబంధ సంఘాలు అధికారంలో ఉండటం వల్ల మైనార్టీ మతాలపై రోజురోజుకు తీవ్రమైన దాడులు పెరుగుతున్నాయని అన్నారు. పెట్టుబడిదారులకు అనుకూలమైన ఆర్థిక విధానాలను అమలు చేస్తూ దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని వారు విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్క హామీని కూడా అమలు చేయడంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నాయని అన్నారు. అత్యంత నిరుపేదలైన వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12,000 రూపాయల ఇస్తామని, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని, విద్యా, ఉద్యోగ నియమకాలను పూర్తి చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నప్పటికీ ఏ ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయలేదని వారు ఆరోపించారు. రైతులందరికీ రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని మాటలకే పరిమితమైంది 40 శాతం మంది రైతుల కంటే ఎక్కువ రైతులకు రుణాలు మాఫీ చేయలేదు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ తక్షణమే అమలు చేయాలని గ్రామాల్లో పట్టణాల్లో ప్రజలు తీవ్రమైన అనారోగ్య సమస్యలతో ఇబ్బందులకు గురవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టి పట్టనట్టుగా వ్యవహరిస్తుంది అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి గ్రామాల్లో పట్టణాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని వారు డిమాండ్ చేశారు ఈ మహాసభ ప్రారంభ సూచికంగా సీపీఐ(ఎం) పతాకాన్ని పార్టీ సీనియర్ నాయకురాలు వెంపటి ఉప్పమ్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనంతగిరి మండలంలో మూడు సంవత్సరాల కాలంలో సీపీఐ(ఎం) నిర్వహించిన ప్రజా పోరాటాల నివేదికను పార్టీ మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ ప్రవేశపెట్టారు. ఈ మహాసభలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మట్టిపల్లి సైదులు, కోటగోపి, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, మిట్ట గనుపుల ముత్యాలు, మండల కార్యదర్శిరాపోలు సూర్యనారాయణ, సిఐటియు జిల్లా నాయకులుకె. వి నారాయణ, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు ఎందుకంటే జుట్టుకొండ వీరయ్య, గోపతి బిక్షమయ్య, గోపతి గోపయ్య, కొండమడుగుల చిన్న వెంకటేశ్వర్లు, షేక్ కబీర్ సాహెబ్, బట్టలింగయ్య, సురభి లక్ష్మి, మన్యంపల్లి లక్ష్మణరావు, జుట్టు కొండ భవాని, వెంపటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి పరామర్శ

నవతెలంగాణ-నల్లగొండ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి మరణంతో విషాదంలో ఉన్న వారి కుటుంబాన్ని మంగళవారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. పురుషోత్తం రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అలాగే.. పురుషోత్తం రెడ్డి చిత్రపటానికి రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబాన్ని పరామర్శించారు.

- పటేల్ రమేష్ రెడ్డి పరామర్శ



సూర్యాపేట: మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి రెండు రోజుల క్రితం మరణించడంతో తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి మంత్రిని పరామర్శించారు. మంగళవారం హైదరాబాద్‌లోని కొండాపూర్‌లోని మంత్రి నివాసానికి వెళ్లిన తండ్రి పురుషోత్తం రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన నివాళులర్పించారు. ఆత్మకు శాంతి చేకూరాలని పేర్కొంటూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సంక్షిప్త వార్తలు

మఠంపల్లి: శ్రీ లక్ష్మీ నరసింహ ఆలయంలో స్వామివారి పవిత్రోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. సెప్టెంబర్ 30 నుండి ఈ నెల 8 వరకు జరిగే ఈ ఉత్సవాలను నిత్యం వైభవో పేతంగా జరుగనున్నాయి. ఈ కార్యక్రమంలో అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లి రావు, చెన్నూరు విజయకుమార్, కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు బొర్రా వాసుదేవా చార్యులు, తూ మాటి శ్రీనివాసాచార్యులు, పనిభూషణ మంగాచార్యులు, పద్మనాభచార్యులు, బదరీ నారాయణ చార్యులు, లక్ష్మీ నరసింహమూర్తి, ఆంజనేయచార్యులు పాల్గొన్నారు.

తుంగతుర్తి: ఆరాధ్య ఫౌండేషన్ రాష్ట్ర ఎస్టి సెల్ అధ్యక్షులు జయపాల్ నాయక్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆయనకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డా. తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ హాజరై మాట్లాడారు. భవిష్యత్తులో అత్యున్నత శిఖరాలను చేరాలని మనస్ఫూర్తిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సీనియర్ నాయకులు, సభ్యులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

గరిడేపల్లి: మండలంలోని పొనుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నరస కుమారికి మంగళవారం గ్రేటర్ వాసవి క్లబ్ అధ్యక్షులు గెల్లి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు 3 వేల విలువగల స్టడీ కుర్చీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గెల్లి పుష్పలత కట్ట శ్రీనివాస్ మన్యం మణికుమారి నిమ్మల శ్రీనివాస్ మన్నే ప్రభాకర్ సంపంగి శ్రీనివాస్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన ఉత్పత్తులకు చిరునామాగా జిల్లాను మార్చాలి

- బీఐఎస్ సదస్సులో జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

నవతెలంగాణ-సూర్యాపేట



నాణ్యమైన ఉత్పత్తుల తయారీకి సూర్యాపేట జిల్లాను చిరునామాగా మార్చటంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని అందుకు కావాల్సిన అన్ని వసతులు సమకూర్చేందుకు జిల్లా యంత్రాంగం సహకరిస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ తెలిపారు. మంగళవారం స్థానిక భాలజి గ్రాండ్ హెూటల్లో జరిగిన బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ మానక్ మహెూత్సవ వేడుకలో ఆయన మాట్లాడారు. బీఐఎస్ రూపొందించే ప్రమాణాలు ప్రతీ ఒక్కరి నాణ్యమైన జీవితంలో కీలకపాత్ర పోషిస్తున్నాయన్నారు. పరిశ్రమలకు అన్నిరకాల వసతులు ఏర్పాటు చేస్తున్నామని ప్రభుత్వ యంత్రాంగం నుంచి అన్నిరకాల సహకారాలు అందిస్తున్నామన్నారు. అనంతరం సభాధ్యక్షత వహించిన బీఐఎస్ డైరెక్టర్, శాస్త్రవేత్త పీవీ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరికీ ప్రమాణాలను చేరువ చేయాలనే లక్ష్యంతోనే బీఐఎస్ దేశమంతటా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. బీఐఎస్ కేర్ యాప్ ద్వారా వస్తువుల నాణ్యత, బంగారు ఆభరణాల శుద్ధతను క్షణాల్లో తెలుసుకోవచ్చని చెప్పారు. ఫిర్యాదులు సైతం ఇదే యాప్ ద్వారా ఇవ్వొచ్చన్నారు. అనంతరం బీఐఎస్ శాస్త్రవేత్త తస్నీరు రాకేశ్ ప్రజెంటేషన్ ద్వారా భారతీయ ప్రమాణాలను వివరించారు. ఈకార్యక్రమంలో డీఐసీ జీఎం సీతారాం, పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, బీఐఎస్ ఎస్వో వనజామూర్తి, ఎస్పీవో అభిసాయి ఇట్ట, సిమెంటు, పీవీసీ పైపుల తయారీదారులు, సిబ్బంది, బంగారు ఆభరణాల తయారీదారులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

గ్రామాల్లో సుస్థిర ఆస్తులకు కొత్త పనులను గుర్తించాలి

నవతెలంగాణ-చివ్వెంల



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ప్లానింగ్ ప్రాసెస్ 2025-26 ఆర్థిక సంవత్సరం సంబంధించి ఉపాధి హామీ కూలీలకు వంద రోజుల పని కల్పించి, గ్రామాల్లో సుస్థిర ఆస్తులు సృష్టించుటకు కొత్త పనులను గుర్తించాలని ఎంపీడీఓ చక్రాల సంతోష్ కుమార్ అన్నారు. మండలంలోని ఉపాధి హామీ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ షెడ్యుల్ ప్రకారం గ్రామాలలో మొదటి గ్రామసభ నేడు గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించి పనులను గుర్తించి గ్రామసభ ఆమోదం తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీఓ నాగయ్య, ఎంపీవో దయాకర్ పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) నాయకుడు వెంకటేశ్వర్లు మృతి

నవతెలంగాణ-మునగాల



మండలంలోని తాడువాయి గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు మందపల్లి వెంకటేశ్వర్లు(60) గుండెపోటుతో మంగళవారం ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన భౌతిక కాయాన్ని పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి సందర్శించి నివాళులర్పించి మాట్లాడారు. వెంకటేశ్వర్లు అకాల మరణం బాధాకరమన్నారు. ఆయన మరణం పార్టీకి మరియు వారి కుటుంబానికి తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేశారు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు వున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదర మెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి, మట్టి పెళ్లి సైదులు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకట రెడ్డి, జుట్టుకొండ బసవయ్య, మం డల కార్యదర్శి చందా చంద్రయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ సైదా, జగన్నాథపురం గ్రామ కమిటీ కార్యదర్శి వెంపటి బ్రహ్మం పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-పెన్ పహాడ్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని చీదేళ్ళ గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఆ పార్టీ శాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పేదల పక్షాన నిరంతరం పోరాడే ఏకైక పార్టీ ఎర్రజెండా పార్టీ మాత్రమేనని ఆయన అన్నారు. ప్రపంచం మొత్తం ఎర్రజెండా వైపు చూస్తుందని అందులో భాగంగానే శ్రీలంకలో కమ్యూనిస్టు పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. మండలంలోని చీదేళ్ళ నుండి మాదారం వరకు రోడ్డు మరమత్తులు చేయాలని అదేవిధంగా చీదెళ్ళ నుండి తంగేళ్లగూడెం వరకు బీటీ రోడ్డు వేయాలని, అర్హులైన వారందరికీ డబుల్ బెడ్రూంలలో ఎవరైతే ఉంటున్నారో వారికి పట్టాలిచ్చి వెంటనే పంచి పెట్టాలని మహాసభలో శాఖ తీర్మానం చేసినదని అన్నారు. అనంతరం నూతన పార్టీ శాఖ కార్యదర్శిగా కొండమీది రాములుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభకి మడ్డి అంజిబాబు, గుర్రం గోపాలరెడ్డి అధ్యక్షత వహించగా కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు చిన్నపంగ నరసయ్య, మండల కమిటీ సభ్యులు బొమ్మిరెడ్డి గోపిరెడ్డి, పార్టీ సభ్యులు వెన్న వెంకటరెడ్డి, చినపంగి లచ్చయ్య, నలుబోలు వెంకరెడ్డి, కొండమిది గోపయ్య, కొండమీద వెంకన్న, తాడూరు రాములు, బొల్లం భిక్షం, నలబోలు చిన్న వెంకటరెడ్డి పాల్గొన్నారు.



నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడిన యోధుడు దొంతి రెడ్డి నారాయణరెడ్డి

- సీపీఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్

నవతెలంగాణు-గరిడేపల్లి

నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ప్రజా సమస్యలపై ఎర్రజెండా నాయకత్వంలో పోరాడిన యోధుడు దొంతి నారాయణరెడ్డి అని ఖమ్మం జిల్లా సీపీఐ కార్యదర్శి పోటు ప్రసాద్ అన్నారు. మంగళవారం మండలంలోని కొత్తగూడెం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు దొంతి రెడ్డి నారాయణరెడ్డి పార్థివ దేహంపై పూలమాలవేసి జోహార్లు అర్పించి మాట్లాడారు. ఉమ్మడి కొత్తగూడెం రంగాపురం వెలిదండ గ్రామంలో సీపీఐ(ఎం) నిర్మాణాన్ని విస్తరించడంలో ఉద్యమాన్ని కాపాడడంలో దొంతి రెడ్డి నారాయణ రెడ్డి పాత్ర మరువలేనిది అన్నారు. చేపట్టిన ఎర్రజెండా బాటలో నడుస్తూ ఎర్రజెండా నాయకత్వంలో ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించారని తెలిపారు. గ్రామంలో పార్టీ నాయకుల మీద శత్రువుల దాడులను నిర్బంధాలను ఎదుర్కొంటూ కేసులు పెట్టి కుటుంబాన్ని ఇబ్బందుల పాలు చేసిన ఎర్రజెండాను విడవలేదని అన్నారు. గ్రామంలో సీపీఐ(ఎం) ఉప సర్పంచ్ గెలిపించడంలో కీలకపాత్ర పోషించి గ్రామ అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం నిర్వహించాడని అన్నారు. దొంతి రెడ్డి నారాయణరెడ్డి మృతికి సీపీఐ(ఎం) జిల్లా కమిటీ పక్షాన వారి కుటుంబానికి సంతాపం సానుభూతి తెలిపారు. నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు కమ్యూనిస్టుగా బ్రతికిన దొంతి రెడ్డి నారాయణ రెడ్డి ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం పార్టీ మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్ రమేష్ రంగాపురం మాజీ సర్పంచ్ బోయిళ్ళ జ్యోతి అర్జున్ యానాల సోమయ్య సీనియర్ నాయకులు సుందరి జగన్నీశ్వర్ రాఘవరెడ్డి సత్యనారాయణ రెడ్డి రవీందర్ సైదిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు.

'కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి'

నవతెలంగాణ-చింతలపాలెం



సిమెంట్ పరిశ్రమ కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సిమెంట్ క్లస్టర్ పరిశ్రమ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ కన్వీనర్ వట్టేపు సైదులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దొండపాడు గ్రామంలో సిమెంట్ క్లస్టర్ పరిశ్రమ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో జువారి సిమెంట్ కార్మికుల సమావేశం శౌరి అధ్యక్షతన నిర్వహించగా.. ఈ సమావేశంలో వట్టేపు సైదులు మాట్లాడారు. కార్మిక సమస్యలపై సీఐటీయూ అనేక పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, ఇవ్వని ఎడల పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామన్నారు. హుజూర్నగర్ పట్టణంలో ఈఎస్ఐ హాస్పిటల్ లో కార్మికులకు మెరుగైన వైద్యం అందించడంలో సంబంధిత అధికారులు ప్రభుత్వం వైఫల్యం చెందిందని, కార్మికులకు హాస్పటల్లో డాక్టర్ అందుబాటులో ప్రమాదం జరిగినప్పుడు మెరుగైన వైద్యం చేయాలని డిమాండ్ చేసినారు. ఈ సమావేశంలో యూనియన్ అధ్యక్షులు నాగయ్య, శౌరి రవి, నన్నేసా, సాంబ, జయరాజు, వీరయ్య, రాజశేఖర్, శీను పాల్గొన్నారు.

గుట్టుగా గ్రానైట్ తరలిస్తున్న 13 లారీలు సీజ్

నవతెలంగాణ-కోదాడరూరల్

అనుమతులు లేకుండా అక్రమంగా గ్రానైట్ తరలిస్తున్న 13 ట్రాలి లారీలను జిల్లా మైనింగ్ అధికారులు సీజ్ చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండల పరిధిలోని చిమిర్యాల గ్రామపంచాయతీ పరిధిలో గల మిడ్ వెస్ట్ గ్రానైట్ ఫ్యాక్టరీ నుండి సెప్టెంబర్ 27న 13 భారీ ట్రాలీలలో అనుమతులు లేకుండా అక్రమంగా కోట్ల రూపాయల గ్రానైట్‌ను తరలిస్తుండగా అనంతగిరి మండలం బొజ్జగూడెం తండా వద్ద సంబంధిత జిల్లా మైనింగ్ అధికారులు పట్టుకొని సీజ్ చేశారు. సీజ్ చేసి పట్టణంలోని మేళ్లచెరువు రోడ్డులో గల మైహెూమ్ సిమెంట్ యార్డుకు తరలించారు.

యువత నచ్చిన రంగాల్లో కష్టపడి ఉన్నతంగా ఎదగాలి

- జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత

నవతెలంగాణ-సూర్యాపేట



యువత నచ్చిన రంగాల్లో కష్టపడి జీవితంలో ఉన్నతంగా ఎదగాలని జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లత అన్నారు. సోమవారం స్థానిక శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో జిల్లా యువజన, క్రీడాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవాల కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. యువతకి ఆదర్శంగా ఉండే స్వామి వివేకానందని, భగత్ సింగ్ లను స్మరించుకుంటూ వారి ఆలోచనలను యువత అనుసరించాలన్నారు. 35 సంవత్సరాలు వచ్చే సరికి కుటుంబ భాధ్యతలు ఎక్కువగా ఉంటాయని కాబట్టి 15-20 సంవత్సరాల వయస్సు నుండే యువత సక్రమంగా ఆలోచించి జీవితంలో ఎదగాలని కోరారు. సోషల్ మీడియా లాంటి వాటిని దూరంగా ఉండాలని సూచించారు. యువత ఆది గురువు శంకరచార్య చెప్పిన మానవ సేవయే-మాధవ సేవ సూక్తిని అనుసరించాలని పేర్కొన్నారు. అలాగే యువత చదువుతో పాటు సాహిత్యం, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు, కవిత్వం మొదలగు అన్ని రంగాలలో రాణిస్తేనే పరిపూర్ణం గా ఉంటుందన్నారు. అనంతరం వివిధ పాఠశాలల నుండి, కళాశాలల నుండి వచ్చిన విద్యార్థులచే ప్రదర్శించిన సైన్స్ మేళా ని ఆమె వీక్షించారు. జిల్లా యువజనోత్సవాల లో భాగంగా నిర్వహించిన జానపద నృత్యం, జానపద గేయ పోటీలలో అత్యున్నత ప్రతిభ చూపెట్టిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా యువజన ,క్రీడా అధికారి జి రాంచందర్ రావు, శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ వెంకటెష్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ సంబురాలు



సూర్యాపేట..

- బాలాజీ నగర్‌లో ఘనంగా బొడ్డెమ్మ పండుగ

నవతెలంగాణ-సూర్యాపేట

భాద్రపద మాసం పంచమి నుండి అమావాస్య ముందు రోజు వరకు బొడ్డెమ్మ పండుగను ఘనంగా జరుపుకుంటారు. అందులో భాగంగానే సోమవారం రాత్రి స్థానిక 31వ వార్డు బాలాజీ నగర్‌లో తొమ్మిది రోజుల నుండి బొడ్డెమ్మ పండుగను ఆటపాటలతో ఉత్సాహంగా నిర్వహించారు. బతుకమ్మ పండుగ కంటే ముందుగా వచ్చే బొడ్డెమ్మ పండుగ చేయడం అనాధిగా వస్తోంది. బొడ్డెమ్మంటే గౌరమ్మగా కొలుస్తారు. బొడ్డెమ్మ ఆటపాటలతోపాటు కోలాటాలతో ఉత్సవంగా నిర్వహించి సాగనంపారు. ఈ కార్యక్రమంలో ముశం ధనలక్ష్మి, గజ్జల కళ్యాణి, సీత శాంత లక్ష్మి , సీత రమణ, ఒంటెద్దు నిర్మల, రాజబోయిన సుజాత, శ్యామల అరుణ, కస్తూరి స్వప్న, కీత ధనమ్మ, కీత తేజ, కుంచెం సుగుణ, సావిత్రి, బానోత్ సుజాత, దాసరి సునీత, రమ, విజయ, గుడియా, కళావతి, దివ్య, అనిత, మానస పాల్గొన్నారు.

ఆల్ఫాబెట్ ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్‌లో..

జిల్లా కేంద్రంలోని అంజనాపూరి కాలనీ మెయిన్ రోడ్డులో గల ఆల్ఫా బెట్జ్ ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్ లో ముందస్తుగా బతుకమ్మ సంబరాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ ఖమ్మంపాటి బిక్షపతి గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ సంధ్య, ఇంచార్జ్ మాధవి అయోషా, టీచర్లు, పేరెంట్స్ పాల్గొన్నారు.

చందన నర్సింగ్ కళాశాలలో..

సంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ అని చందన నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ పావని అన్నారు. మంగళవారం కళాశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరిత, కవిత, మమత పాల్గొన్నారు.

తిరుమలగిరి : పట్టణ కేంద్రానికి చెందిన పలు పాఠశాలలు తెలంగాణ ఆదర్శ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఫాతిమా హై స్కూల్, మరియు కృష్ణవేణి హై స్కూల్‌లలో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ప్రిన్సిపాల్స్ సంజీవ్ కుమార్, దామెర శ్రీనివాస్, ఆంటోనీ, నగేష్ పాల్గొన్నారు.

తుంగతుర్తి: తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అని శ్రీ విద్యా భారతి ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ మల్లయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ విద్యా భారతి ఉన్నత పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించి మాట్లాడారు. బతుకమ్మ ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు వెంకటగోపాల్, నజీరుద్దీన్, ఉపాధ్యాయ బృందం రమేష్, లింగమూర్తి, సురేష్, ఈరోజీ, సరిత, స్వప్న, రాధ, ఉమ, అనిత, సునీత, మున్ని, ఉమ పాల్గొన్నారు.

పెన్ పహాడ్: సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీక అని మండల పరిధిలోని గుడెపుకుంట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అల్లాడి సత్యనారాయణ అన్నారు. మంగళవారం పాఠశాలలో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు యాదగిరి, పంచాయతీ కార్యదర్శి బచ్చలకురి సతీష్ పాల్గొన్నారు.

తిరుమలగిరి : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ శాగంటి అనసూయ రాములు పాల్గొని మాట్లాడారు. బతకమ్మ పండగ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచవ్యాప్తంగా తెలియజేసే పండగ అని వర్ణించారు. అదేవిధంగా ఉపాధ్యాయులకు విద్యార్థులకు మరియు పుర ప్రజలకు అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తో పాటు దసరా శుభాకాంక్షలు కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామెర శ్రీనివాస్, ఉపాధ్యాయులు సోమయ్య, వెంకన్న, ఉపేంద్ర, భానుప్రియ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: పట్టణంలోని ఎండిఆర్ పాఠశాలలో సోమవారం ముందస్తుగా బతుకమ్మ పండుగ సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మేరెడ్డి దామోదర్ రెడ్డి మాట్లాడారు. బతకమ్మ పండుగ తెలంగాణ ప్రజలంతా జరుపుకునే పెద్ద పండుగ అన్నారు. ప్రిన్సిపల్ నలబోలు భూపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సంసతి సాంప్రదాయాలు ఉట్టి పడే విధంగా జరుపుకునే పండుగ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో నర్సిరెడ్డి గోవిందు రణబోతు వెంకట్ రెడ్డి గోపి మోహిత్ బాబా మమత పాల్గొన్నారు.

కోదాడ టౌన్: పట్టణంలోని బాయ్స్ హైస్కూల్లో మంగళవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ సలీం షరీఫ్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి, సాంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మార్కండేయ, ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

బీసీ కులగణన చేయాలి



నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

తెలంగాణ రాష్ట్రంలో బీసీల కులగణన చేసి స్థానిక సంస్థల, పంచాయతీ ఎన్నికల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోది రాందేవ్‌యాదవ్ అన్నారు.స్థానిక పట్టణకేంద్రంలోని గెస్ట్‌హౌస్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీ ప్రకారం కులగణన చేసి పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.కామారెడ్డి బీసీడిక్లరేషన్ అమలు చేసేలా చూడాలన్నారు.ఈ కార్యక్ర మంలో జిల్లాదళిత ఐక్యవేదిక నాయకులు బట్టు రామచంద్రయ్య, నాయకులు మధు, సాగర్, ఎల్లేష్,అఖిల్, నాగరాజు పాల్గొన్నారు.

పురుషోత్తంరెడ్డి చిత్రపటానికి ఘననివాళి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర నీటి పారుదల, సివిల్ సప్లయ్ శాఖల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తండ్రి పురుషోత్తమ్‌రెడ్డి గత నెల 29న మృతిచెందగా, హైదరాబాద్‌లోని వారి నివాసంలో పురుషోత్తంరెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, ,భువనగిరిఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి చిత్రపటానికి పూల మాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డిరంగారెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర, ఉమ్మడి జిల్లా నాయకులు పాల్గొన్నారు.



భూ నిర్వాసితులకు అండగా సీపీఐ(ఎం)

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ భూనిర్వాసితులకు సీపీఐ(ఎం) అండగా ఉంటుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు.చౌటుప్పల్ మండలం పంతంగి పార్టీ 13వ మహాసభ రొడ్డ అంజయ్య స్థలం సిద్ధగోని రాములు ప్రాంగణంలో మంగళవారం బోయ బాల నర్సింహ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కోసం, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కొరకు ఎర్ర జెండాకు ప్రతి ఒక్కరూ సైనికులుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.చౌటుప్పల్ మండలంలో త్రిబుల్‌ఆర్ కింద భూములు కోలు పోతున్న భూనిర్వాసతులకు తమపార్టీ పూర్తి మద్దతు ఉంటుందన్నారు.పార్టీ ఆదేశాల మేరకు రాబోయే రోజులలో పెద్ద ఎత్తున భూ నిర్వాసితుల కోసం ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఇప్పటివరకు అమలు చేయలేదని దుయ్యబట్టారు.రూ.2 లక్షల వరకు ఉన్న రుణమాఫీ పది నెలలు గడిచిపోతున్నా ఇప్పటివరకు మాఫీ రాలేదని పేర్కొన్నారు.రైతు భరోసాకు దిక్కేలేదని చెప్పారు.ఈ విధంగానే కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తే రాబోయే రోజులలో ప్రజలలో తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థులను, మద్దతుదారులకు కచ్చితంగా గెలిపించాలని కోరారు.అనంతరం పంతంగి గ్రామ నుతన కార్యదర్శులను 13వ మహాసభలో ఎన్నుకున్నారు.కార్యదర్శిగా రత్నం శ్రీకాంత్,కార్యదర్శి 1గా నేరడి మహేష్, కార్యదర్శి 2గా



నందగిరి వెంకటేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారుఈ కార్యక్రమంలో ఆపార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ,జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి ,మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, మండలకమిటీ సభ్యులు సంజీవరెడ్డి,బోయయాదయ్య శాఖ కార్యదర్శులు అశోక్, శ్రీకాంత్, బుచ్చిరెడ్డి,మాజీ కోఆప్షన్ సభ్యులు మదార్,సుర్జిత్, అలివేలు ఇతర సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఇసుక అక్రమ రవాణాపై స్పందించిన రెవెన్యూ అధికారులు

- ఇసుకదోపిడీ బాగోతంపై కలెక్టర్‌కు నివేదిక

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలం కుర్రారం ఇసుక మాఫియా బాగోతంపై ఎట్టకేలకు రెవెన్యూ అధికారులు స్పందించారు. మంగళవారం తహసీల్దార్ దామోదర్ ఆదేశాల మేరకు ఆర్ఐ నర్సింహులు కురారం గ్రామంలో ఉన్న ఇసుక అక్రమడంపులపై పంచనామా నిర్వహించారు.ఇసుక తరలించిన చెక్‌డ్యాం సమీప ప్రదేశ వివరాలను అధికారులకు పంపారు. కేవలం నాలుగు ట్రిప్పుల అనుమతి తీసుకున్న ఇసుక ట్రాక్టర్ల యజమానులు 14 ట్రిప్పులను అక్రమంగా ఇసుక రవాణా చేసి డంపు చేసి రోజుకు వేలకు వేలు దండుకుంటున్నట్లు



రెవెన్యూ అధికారుల విచారణలో తేలడంతో చర్యలు తీసుకోవాలని, కేసులు నమోదు చేయాలని కోరారు. ఈ విషయంపై రాజకీయ ఒత్తిళ్లు వస్తున్నట్లు రెవెన్యూ అధికారులు తెలియజేశారు.

సిమెంట్ కాలుష్య పరిశ్రమకు వ్యతిరేకంగా
యువత ఉద్యమించాలి

నవతెలంగాణ-రామన్నపేట

మండలకేంద్రంలోని రామన్నపేట - కొమ్మాయిగూడెం గ్రామ రెవెన్యూ పరిధిలో నెలకొల్పనున్న ఆదానీ గ్రూప్ అంబూజా సిమెంట్ పరిశ్రమకు వ్యతిరేకంగా యువత ఉద్యమించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశం పిలుపునిచ్చారు.స్థానిక కేజీభవన్‌లో మంగళవారం నిర్వహించిన ఆ సంఘం మండల మహాసభనుద్దేశించి ఆయన మాట్లాడారు.భవిష్యత్ తరాలను, పర్యావరణాన్ని, పరిసర ప్రాంతా ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీసే సిమెంట్ కాలుష్య పరిశ్రమను నెలకొల్పాలనే ఆలోచనను విర మించుకోవాలని కోరారు. డ్రై పోర్టు పేరుతో రైతులను నమ్మించి ఇప్పుడు ఆదాని కాలుష్య సిమెంట్ పరిశ్రమను నెలకొల్పడం మూలంగా గ్రామాల ప్రజలు తీవ్రంగా జబ్బుల పాలై నష్ట పోతారన్నారు.



కాలుష్యరహితంగా ఉపాధి కల్పించే పరిశ్రమలు ఏర్పాటు చేయకుండా స్థానికులకు తక్కువ ఉద్యోగాలు కల్పించి స్థానికేతరుల ప్రాధాన్యతను పెంచే సిమెంట్ పరిశ్రమను నెలకొల్పవద్దని కోరారు. ఈనెల 23న నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణకు మండల పరిసర ప్రాంతాల్లో ఉన్న గ్రామీణ యువకులంతా ప్రజలను చైతన్యం చేసి ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల నాయకులతో కలిసి స్థానిక సుభాష్ సెంటర్‌లో ఆదాని దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు.అనంతరం డీవైఎఫ్ఐ మండలనూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన మండల అధ్యక్షుడుగా శానగోండ రామచంద్రం, మండల కార్యదర్శిగా మెట్ట శ్రవణ్‌కుమార్ ఎన్నికయ్యారు.ఈ మహాసభలు డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు నాగటి ఉపేందర్, మండల నాయకులు ఆవనగంటిహరీష్, వేములసైదులు, మునికుంట్లలెనిన్, గుండాలప్రసాద్, తాటిపాములనవీన్, బొడిగెవెంకటేశం, శానగొండరాము, పల్లెలింగస్వామి, బోయిని రామచంద్రం, ఎండి.కలిముద్దీన్, చిన్నబోయినమహేష్, గుండాల అనిల్ పాల్గొన్నారు.

కార్మిక వెల్ఫేర్ బోర్డు స్కీములను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వొద్దు

నవతెలంగాణ-రామన్నపేట

భవన నిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డు స్కీములను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వద్దని, బోర్డు అడ్వైజరీ కమిటీని నియమించి ప్రభుత్వమే నిర్మించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గురిగె సోములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సీఐటీయూ మండల కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన రామన్నపేట పట్టణ భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు.భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వం గాలికి వదిలేసి రోజుకో నిబంధన.. పూటకో జీవో తెస్తూ కార్మికుల జీవితాలతో ఆటలాడుతుందని న విమర్శించారు.ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పడంతో



అర్హులైన బాధిత కార్మికులకు పరిహారం సకాలంలో సక్రమంగా అందదన్నారు.కార్మిక శాఖ ఆధ్వర్యంలో బోర్డు అడ్వైజరీ కమిటీలు నియమించి, వాటి ద్వారా పరిహారం అందించాలని కోరారు.ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రామన్నపేట పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రాసాలరమేష్, గొల్లూరి నాగరాజు, గొరిగే మల్లేష్, నూకల సైదులు, గొరిగే ఆది మల్లయ్య, తరిగొప్పుల వెంకటరెడ్డి, బక్కీరు చెన్నయ్య పాల్గొన్నారు.

వృద్ధులకు చట్టాలపై అవగాహన కల్పించి న్యాయం చేస్తాం

- కలెక్టర్ హనుమంతు కే.జెండగే

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

వృద్ధుల సంక్షేమం కోసం అనేక చట్టాలు వచ్చాయని వాటిపై వృద్ధులకు అవగాహన కల్పించి వారికి న్యాయం చేయడం జరుగుతుందని కలెక్టర్ హనుమంతు కే.జెండగే అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించు కొని కలెక్టర్ జ్యోతి ప్రజ్వలనగావించి మాట్లాడారు. వృద్ధాప్యంలో తల్లిదండ్రుల చూసే బాధ్యత పిల్లలపై ఉందని, పిల్లలు తమ తల్లి దండ్రులకు ప్రేమ, ఆప్యాయతలను పంచాలన్నారు.పిల్లలు వారి తల్లి దండ్రులను చూడకపోతే మెయిన్టేనెన్స్ ట్రిబ్యునల్‌కు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. సీనియర్ సిటిజన్ సంరక్షణ చట్టం 2007లో రావడం జరిగిందని అన్నారు. ఈ చట్టం ప్రకారం పిల్లలు తమ తల్లిదండ్రులను ఆర్థికంగా, శారీరకంగా, ఆరోగ్యం పరంగా పర్యవేక్షించాల్సిన బాధ్యత పిల్లల పై ఉందన్నారు. సీనియర్ సిటిజన్స్ కు పెన్షన్ ఆరోగ్య బీమా వంటి సౌకర్యాలు ప్రభుత్వం కల్పించిం దన్నారు. విలువలతో కూడిన సంస్కృతి, సాంప్రదాయాలు పిల్లలకు నేర్పించాలని కలెక్టర్ సూచించారు. వయోవృద్ధులకు సంబంధించిన ప్రతి సమస్య పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసు కుంటామన్నారు. తల్లి దండ్రులకు పోషణ చట్టాలపై



మండలాలలో అవగాహన కల్పించాలన్నారు.సీనియర్ సిటిజన్ అసోషియేషన్ సభ్యులను కలెక్టర్ సన్మానించారు. అనంతరం వయవృద్ధులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కె.గంగాధర్, జిల్లా సంక్షేమ అధికారి కె.నర్సింహారావు, యాదగిరిగుట్ట ఏసీపీ రమేష్, డిప్యూటీ డీఎంహెచ్ ఓ యశోద, భువనగిరి ఆర్డీవో అమరేందర్, చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్‌రెడ్డి, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యులు బాలేశ్వర్, పోలి శంకర్‌రెడ్డి, రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు కే.మోహన్‌రెడ్డి, బాలరాజు, సూపరింటెండెంట్ శశికళ, సీడీపీఓలు స్వరాజ్యం, శైలజ, జ్యోత్స్న, రమ, సమీరా, మీర్జా, జిల్లా సంక్షేమ అధికారికార్యాలయకార్యాలయసిబ్బంది పాల్గొన్నారు.

పొద్దుటూరు నుండి భీమలింగం రోడ్డు మరమ్మతులు చేపట్టాలి



నవతెలంగాణ-వలిగొండరూరల్

పొద్దుటూరు గ్రామం నుండి భీమ లింగం కత్వ వరకు అధ్వానంగా మారి రైతులకు తీవ్రంగా ఇబ్బంది కలిగిస్తున్న మట్టి రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టి పంట పొలాల నుంచి తీసుకొచ్చే దాన్యాన్ని మార్కెట్లోకి వచ్చే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామిలు డిమాండ్ చేశారు.మంగళవారం సీపీఐ(ఎం) గ్రామ శాఖ 12వ మహాసభ ఏలే కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొద్దుటూరు గ్రామం మీదుగా భీమ లింగం కత్వ వరకు ఉన్న మట్టి రోడ్డుపై అనేక మంది రైతులు నిత్యం వ్యవసాయ పనుల నిమిత్తం రాకపోకలు సాగిస్తున్నారని తెలిపారు.తాము పండించిన పంటలను ట్రాక్టర్ల ద్వారా మార్కెట్లలోకి తీసుకొస్తున్న సందర్భంలో గుంతలుపడిన రోడ్డుపై ప్రయాణం చేయకుండా తీవ్రమైన ఇబ్బందులకు గురిచేస్తుందని వెంటనే ఈ రోడ్డుకు మరమ్మతులు చేసి రైతుల ఇబ్బందులను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పొద్దుటూరు నుండి లింగరాజు పల్లి గ్రామానికి వెళ్లే మట్టి రోడ్డు మూడు కిలోమీటర్ల మేరకు బీటీ రోడ్డుగా మార్చాలని డిమాండ్ చేశారు. పొద్దుటూరు-వర్కట్‌పల్లి గ్రామాల మధ్య మూసీవంతెనపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేసి వర్షాకాలంలో రైతులు పడుతున్న ఇబ్బందులను తొలగించాలన్నారు. గ్రామ మార్కెట్ స్థలం కోసం రైతులందరూ విరాళాలు సేకరించి చదును చేసిన ప్రభుత్వ భూమిని ఆక్రమణకు గురికాకుండా కాపాడాలని మార్కెట్ లో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ మార్కెట్ నిర్మాణాన్ని చేపట్టాలని డిమాండ్ చేశారు. మహాసభ అనంతరం శాఖ నూతన కార్యదర్శిగా పలుసం లింగం, సహాయ కార్యదర్శిగా పెద్ద బోయిన భీమరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీర్క శ్రీశైలంరెడ్డి,తుర్కపల్లి సురేందర్, మండల కమిటీ సభ్యులు దుబ్బ లింగం,శాఖ కార్యదర్శి పలుసంలింగం, నాయకులు గోలనుకొండోజు స్వామి, పెద్దబోయిన కాంతయ్య, బత్తులనర్సింహ,బొడ్డుశంకర్,బత్తుల పురుషోత్తం, పెద్దబోయిన భీమరాజు,కోరబోయిన కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

నవతెలంగాణ-అడ్డగూడూరు



మండలపరిధిలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఒక వ్యక్తిని, ట్రాక్టర్‌ను పోలీసులు మంగళవారం పట్టుకున్నారు.ఎస్సై నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం..అజీంపేట్ గ్రామానికి చెందిన కన్నెబోయిన వెంకటేష్ తండ్రి రాములు అడ్డగూడూరు మండల పరిధిలో ప్రభుత్వం నుండి అనుమతులు లేకుండా తన ట్రాక్టర్‌లో మూసీవాగు నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు ట్రాక్టర్‌ను పట్టుకున్నారు.ట్రాక్టర్‌పై యజమానిపై కేసు నమోదు చేశారు.

పదేండ్లలో జరగని అభివృద్ధి పది నెలల్లో ఎలా సాధ్యం?

- భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-ఆలేరు టౌన్

10 సంవత్సరాల కాలంలో జరగని అభివృద్ధి, 10 నెలలలో ఎలా సాధ్యమవుతుందని, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి మాజీ ఎమ్మెల్యే లు గొంగిడి సునీత, పైళ్ల శేఖర్‌రెడ్డి, గాదరి కిషోర్, చిరుమర్తి లింగయ్య కాంగ్రెస్‌ను విమర్శించడం మానుకోవాలని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లాను సర్వ నాశనం చేసిన వీరు ,రేపటినుండి జిల్లాలో తిరిగితే చెట్టుకు కట్టేయ్యాలని హరీష్‌రావు అగ్గిపెట్టె పట్టుకొని తిరుగుతుండు జాగ్రత్తగా ఉండాలన్నారు.హరీష్‌రావును నమ్ముకుంటే గతంలో శ్రీకాంత్‌చారి లాగా బలైపోతారని, బావా బామ్మర్దులు ఇద్దరు సినిమా యాక్టర్లకు మించిపోయారని,సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వాన్ని తప్పు పట్టడం బీఆర్ఎస్ నాయకులకు పరిపాటైందన్నారు.మూసీ నది సుందరీకరణ, ప్రక్షాళన గురించి ప్రతిపక్షాలు చేస్తున్న విష ప్రచారం గురించి నిప్పులు చెరిగారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, అసెంబ్లీ సాక్షిగా 28 వేల కట్టడాలు అక్రమంగా ఉన్నాయని , వాటిని కూల్చివేయాలని, దానికి మీడియాతో పాటు ప్రజలు సహకరించాలని చెప్పారు.మూసీప్రక్షాళనకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.మూసీ నది కాలుష్యంతో ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం పడుతుందని, ఈ నది పైకి ఆహ్లాదం, లోపల కాలకూట విషంగా మారిందని,మానవ తప్పిదాలు, స్వార్థ ప్రయోజనాలు, తాత్కాలిక అవసరాల కోసం సహజ వనరులను ధ్వంసం చేస్తుండడంతో నేడు కాలుష్య కాసారమై దేశంలోనే అత్యంత ప్రమాదకర నదుల సరసన చేరిందన్నారు.పరిశ్రమల వ్యర్థ విషపూరిత రసాయనాలు, హాస్పిటళ్ల వ్యర్థాలు, డ్రైనేజీ మురుగు నీరు, చివరికి చెత్తాచెదారాలు. మాంస వ్యర్థాలు జంతు కళేబరాలు ఒక్కటేమిటి సర్వం ఇందులోకి డంపింగ్ చేసేస్తున్నారని,ఎంతో సుందరమైన నది ఈనాడు తన పూర్వ వైభవం కోల్పోయి ఘోషిస్తోందన్నారు.భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని భువన్ పోచంపల్లి, భువనగిరి, వలిగొండ, మోత్కూర్, రామన్నపేట, నార్కెట్పల్లి, అడ్డగూడూరు,శాలిగౌరారం, జాజిరెడ్డిగూడెం మండలాల లో పచ్చని పంటలతో, జలచరాలతో స్వచ్ఛమైన గాలి, వాతావరణంలో కళకళలాడిన మూసీ నది పరివాహక ప్రాంతాలు నేడు కాలుష్యంతో నిండిపోయయాని చెప్పారు.

దుర్గామాతా ఉత్సవ నిర్వాహకులకు అవగాహన

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి



మండలవ్యాప్తంగా మంగళవారం నిర్వహించిన దుర్గా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దుర్గా నిర్వాహకులకు అవగాహన కార్యక్రమాన్ని ఎస్సై భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్లో నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఏర్పాటుచేసిన దుర్గ మండపాల వద్ద ఎల్లప్పుడూ నిర్వాహకులు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలన్నారు.ఫైబర్‌తో కూడిన మండపాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో అగ్నిప్రమాదులు జరగకుండా దీపం వెలిగించేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ఐ శంకర్ నాయక్ సైదిరెడ్డి జమిందార్ యాదగిరి శ్రీనివాస్ ప్రొవిషన్ ఎస్సై వంశీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత జౌళిశాఖ కమిషనర్‌ను కలిసిన నేత కార్మికులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



చేనేత జోలి శాఖ కమిషనర్ కార్యాలయంలో పదోన్నతి పొందిన (ఆర్‌డీడీ) అధికారి పద్మను హైదరాబాద్ కార్యాలయంలో మంగళవారం ఆలేరు చేనేత కార్మికులు మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సన్మానించారు. ప్రింటెడ్ చీరలను అరికట్టాలని, ప్రింటెడ్ చీరలు తయారు చేస్తున్న వారిపై, అమ్ముతున్నటువంటి షాపులపై దాడి చేసి కేసులు నమోదు చేయాలని, పోచంపల్లి ఇక్కత్ చేనేత కళను కాపాడాలని, స్కీములను కొనసాగించాలని, ఆలేరు ప్రాంతాన్ని విజిట్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో చేనేత అధ్యక్షులు గట్టు రాజు, ఎలగందుల సిద్దులు, మెరుగు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

బొల్లేపల్లి పీహెచ్‌సీని సందర్శించిన జిల్లా వ్యాధి నిరోధక అధికారి

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి మండలంలోని బొల్లేపల్లి ప్రాథమికఆరోగ్యకేంద్రాన్ని ఆశా దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ రామకృష్ణారావు సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా నేపథ్యమైన కీటకజనిత వ్యాధి నియంత్రణ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్క ఆశా డ్రై డే ఫ్రైడే పాటించాలన్నారు. నీటి నిల్వలు ఉన్న ప్రాంతాల్లో యాంటీ లార్వెల్ నివారణ పద్ధతులు తీసుకోవాలని తెలిపారు. వ్యాక్సిన్ నిర్వహణలో అన్ని యాంటీజనులు తీసుకెళ్లాలని ఫీల్డ్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ యామినిశృతి, హెల్త్ ఎడ్యుకేషన్ సత్య నారాయణ, పల్లెదవాఖాన డాక్టర్లు మురళి, కాంచన, రేణుక పుష్ప, నర్సయ్య, సురేష్‌కుమార్,కృష్ణయ్య, చింతమల్ల కృష్ణ,కార్యకర్తలు పాల్గొన్నారు.



సంక్షిప్త వార్తలు

రాజపేట: రాజాపేట మండలం సింగారం ఉన్నత ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందానికి మంగళవారం చేనేత శాలువతో సత్కరించారు.ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పారుపల్లి వెంకటరెడ్డి, కడవేర్గు శ్రీశైలం పారుపల్లి రాంరెడ్డి, కోవూరు నవీన్‌రెడ్డి, గుర్రాల రాజు పాల్గొన్నారు.

రాజపేట: రాజపేట మండల కేంద్రంలోని మాంటిసోరి హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం లో మంగళవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ దశరథ గౌడ్ కౌసల్యల ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయురాలు లలితాదేవి ఉపాధ్యాయ బృందం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

చౌటుప్పల్ రూరల్: భూ నిర్వాసితుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే ప్రజా భవన్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ ఒడ్డి రాష్ట్ర గవర్నర్ ఫేసీలలో మంగళవారం వినతిపత్రం అందజేశారు.వినతిపత్ర అందజేసిన వారిలో మాజీ రాష్ట్ర బండారు నర్సింహ, సింగిల్ విండో చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి,కడగంచి చలమందరాజు,జాల వెంకటేష్‌యాదవ్, సుబ్బారెడ్డి, సురేష్‌యాదవ్,రఘు, వీరేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండరూరల్: మండల పరిధిలోని వర్కట్‌పల్లి గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జ్యోతి వారి తండ్రి దాసరి నందం జ్ఞాపకార్థంగా మండలంలోని 4 ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సూపర్ వైజర్స్‌కు, ఏఎన్ఎంలకు, నర్సులకు, ఆశా కార్యకర్తలకు, ఆయాలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండలపరిధిలోని చిర్రగూడూరు గ్రామానికి చెందిన షేక్ మోషిన్‌పాషా ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయాడు. మంగళవారం దశదిన కర్మ కు సత్యంగౌడ్,మాజీ సర్పంచ్ పరమేష్‌గౌడ్, మల్లేష్‌గౌడ్, చిత్తలూరి రవీందర్ (మిగతా సభ్యులు కలిసి రూ: 17 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కుంభం యాదగిరి, చిత్తలూరి సాయికృష్ణ,ఖమ్మంపాటి రాజు,బండి వెంకన్న,కమ్మంపాటి నాగరాజు, ముద్దరబోయిన నాగన్న, పెండెం గణేష్ , కూటికంటి అన్నమయ్య ,చిత్తలూరి శివకృష్ణ,చౌగోని అరుణ్ .తదితరులు పాల్గొన్నారు.

రాజపేట : రాజాపేట మండల కేంద్రంలోని రాజపేట -1, కురారం అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం గ్రాండ్ పేరెంట్స్‌డే సంబురాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో వయవృద్ధులకు చేనేత శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాగార్జున, స్వప్నసంధ్యప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం, తల్లులు పాల్గొన్నారు.

ప్రకృతిని పూజించే పూలపండుగ బతుకమ్మ

- కోమటిరెడ్డి లక్ష్మీరాజగోపాల్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్

గ్రామంలోని మహిళలంతా ఐక్యతతో ప్రకృతిని పూజించే పూల పండుగ బతుకమ్మ అని కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మెన్ కోమటిరెడ్డి లక్ష్మీరాజగోపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ట్రినిటీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలను ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. విద్యార్థినులతో కలిసి బతుకమ్మ ఆడిపాడారు. ట్రినిటీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో 24 అడుగులతో వివిధ రంగులతో బతుకమ్మను పేర్చారు. బతుకమ్మ పాటలకు ఆనందంగా ఆహ్లాదంగా కోలాటం ఆడారు.మూడువేల మంది ట్రినిటీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడారు.రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, మహిళలు సౌభాగ్యంగా ఉండాలని పూలను పూజించే సంస్కృతి తెలంగాణది అన్నారు. చిన్నారులతో కలిసి బతుకమ్మ ఆడి సందడి చేశారు. ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటుచేసినందుకు ట్రినిటీ విద్యాసంస్థల యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు, కోమటిరెడ్డి తరుణ్యసంకీర్తరెడ్డి, మండల గాంధీ గ్లోబల్ సభ్యురాలు వెన్‌రెడ్డి సంధ్య, విద్యాసంస్థల చైర్మెన్ కేవీటీ.కృష్ణారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, కాంగ్రెస్ జిల్లా నాయకులు పబ్బు రాజుగౌడ్, బ్లాక్, మున్సిపల్, మండల అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహాగౌడ్, బోయ దేవేందర్, నాయకులు ఉబ్బు వెంకటయ్య, బాలుమహేందర్, మొగుదాల రమేశ్‌గౌడ్, కౌన్సిలర్లు, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాల, శ్రీ గాయత్రి పాఠశాల, గ్రీన్‌గ్రోవ్ పాఠశాలలో మంగళవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఉపాధ్యాయినులు, విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి ఆడిపాడారు. నలంద డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన బతుకమ్మ సంబరాల్లో రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యురాలు బాలలక్ష్మీ పాల్గొని బతుకమ్మ ఆడిపాడారు.ఈ కార్యక్రమంలో నలంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ వల్లమల్ల రాజశేఖర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ విష్ణుకుమార్, శ్రీ గాయత్రి విద్యాసంస్థల కరస్పాండెంట్ భీమిడి సుభాశ్‌రెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చెన్నగాని అంజనేయులు, ఇంటర్మీడియట్ కళాశాల ప్రిన్సిపాల్ దయాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోడెల అంజనేయులు, గ్రీన్‌గ్రోవ్ పాఠశాల చైర్‌పర్సన్ బండి వీణఅనిల్‌కుమార్‌రెడ్డి, డైరెక్టర్ ఎస్.లక్ష్మీ, అధ్యాపకులు, ఉపాధ్యాయినులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



ఆలేరులో...

తెలంగాణ సంప్రదాయానికి ప్రతీక బతకమ్మ

ఆలేరుటౌన్: తెలంగాణ సంప్రదాయానికి ప్రతీక అని, శ్రీ రామకృష్ణ విద్యాలయం ప్రధానాచార్య బండిరాజుల శంకర్ అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో మంగళవారం శ్రీ రామకృష్ణ విద్యాలయంలో బతుకమ్మ సంబరాలు విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయుల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ తరిగొప్పుల రమేశ్, ఆచార్యులు జూకంటి సిద్ధులు, నారగోని భీమేశ్, బొడ్డు రమేశ్, గుగ్గిళ్ళ జయమ్మ మాడిశెట్టి వాణిశ్రీ, కడారి పరమేశ్వరి, కాయితి అన్నపూర్ణ, అంబాల ప్రసన్నలక్ష్మి, అప్పాల స్వరూప, మైలబోయిన పావని, ఆత్మకూరి దీపిక, యెనగందుల కవిత, యానాల సరస్వతి, వంగపల్లి శ్వేత, పిడిశెట్టి భవాని, ఎం.కృష్ణమూర్తి, వేముల భవాని, హేమలత, మౌనిక, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



చౌటుప్పల్‌లో...

భూదాన్‌పోచంపల్లి: పట్టణంలోని శాంతినికేతన్ పాఠశాలలో మంగళవారం బతుకమ్మ సంబురాలు నిర్వహించారు.తీరొక్కపువ్వులతో బతుకమ్మలను పేర్చారు.ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలు సరస్వతి విద్యా మందిరి కృష్ణవేణి టాలెంట్ స్కూల్..గౌతమి స్కూల్ .లిటిల్ ఫ్లవర్.. ఉషోదయ పాఠశాలల విద్యార్థులు ఘనంగా బతుకమ్మ సంబురాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎడ్ల తిరుమలరెడ్డి, సుధా, లలిత, సంధ్య శారద, రవళి,అంకిత, అనూష, రమ్య, వరలక్ష్మి, ప్రభావతి, సాధన, కేత, విద్యార్థులు పాల్గొన్నారు.

బ్రిలియంట్‌లో బతుకమ్మ సంబురాలు

భువనగిరిఅర్బన్ : భువనగిరి పట్టణకేంద్రంలోని బ్రిలియంట్ పాఠశాలలో మంగళవారం బతుకమ్మ సంబురాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆపాఠశాల ప్రిన్సిపాల్ నక్క కృష్ణ మాట్లాడారు. తెలంగాణ అనేది భారతదేశంలో ఒక విలక్షణమైన ప్రాంతమన్నారు.ఈ ప్రాంతంలో విభిన్న మతాలవారు, విభిన్న జాతుల వారు, విభిన్న భాషలు మాట్లాడేవాళ్లు తెలంగాణ సంస్కృతి మర్చిపోకుండా తెలంగాణ ఆడపడుచులు బతుకమ్మ పండుగ సంబు రాలను జరుపుకుంటారన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పి.మాధవి, పి.రాణి,ముంతాజ్,అశోక్, మాధవి, అమిత్,సుష్మాస్వరాజ్,మేఘన పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జనమైత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మునీర్ అహ్మద్ షరీఫ్ అన్నారు. ప్రతి నెల మొదటి తారీకు మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్, జనమైత్రి ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గూడపూరి లక్ష్మణ్ , ప్రముఖ వైద్యులు డా.బాలాజీ ఎండి .డాక్టర్ .జాడి రాజు జనరల్ సర్జన్ డాక్టర్ తులసీరామ్ ఎంబీబీఎస్ జనరల్ ఫిజీషియన్, డాక్టర్ మీసా రోహిత్ మాట్లాడుతూ ప్రజలు వైద్య శిబిరాలలో పాల్గొని తమకు ఉన్న జబ్బులో సంబంధించి ఉచిత సలహాలు సూచనలు తీసుకొని కొద్దిపాటి మందులతో జీవిత కాలాన్ని మెరుగుపరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ,దంత వైద్యులు నాగు నాయక్, కంటి వైద్యులు వికాస్ కుమార్ రమణారెడ్డి,,యాదగిరి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బోధన సిబ్బంది నియామకానికి దరఖాస్తులు

నల్గొండ కలెక్టరేట్: నల్లగొండ ప్రభుత్వ వైద్య కళాశాల లో డాక్టర్ విభాగము నందు బోధన సిబ్బంది ప్రొఫెసర్ 4, అసోసియేట్ ప్రొఫెసర్ 16, అసిస్టెంట్ ప్రొఫెసర్ 27, సీనియర్ రెసిడెంట్ 51, ట్యూటర్ 15, తాత్కాలికంగా కాంట్రాక్ పద్ధతిపై నియమించేందుకు దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీవాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 3వ తేదీ ఉదయం 10 గంటల వరకు ప్రిన్సిపాల్ ప్రభుత్వ వైద్య కళాశాల నల్లగొండ నందు దరఖాస్తులను అందజేయాలని పేర్కొన్నారు. 11 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయని తెలిపారు. ఉద్యోగ కాలపరిమితి మార్చి 31 2025 వరకు ఉంటుందని పేర్కొన్నారు. పూర్తి వివరాలు nalgonda.telangana.gov.inలేదా www.gmcnalgonda.in నందు ఉంచబడ్డాయని తెలిపారు.

డిజిటల్ కార్డు సర్వేకు తక్షణమే బృందాలను ఏర్పాటు చేయాలి

- మంగళవారం రాత్రి నాటికి వివరాలు అందజేయాలి
- శుక్రవారం నుండి క్షేత్రస్థాయిలో సర్వేను ప్రారంభించాలి
- కలెక్టర్ నారాయణ రెడ్డి



నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ పద్ధతిన అమలు చేయనున్న కుటుంబానికి ఒక డిజిటల్ కార్డు సర్వేకై తక్షణమే బృందాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ అధికారులను ఆదేశించారు.మంగళవారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారితో కలిసి కుటుంబానికి ఒక డిజిటల్ కార్డు, ఎల్ఆర్ఎస్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు వంటి అంశాలపై హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి జిల్లా అధికారులతో ఇదే అంశాలపై సమీక్ష నిర్వహించారు.కుటుంబానికి ఒక డిజిటల్ కార్డు విషయమై ప్రతి మున్సిపల్ వార్డు, గ్రామపంచాయతీ లలో 150 కుటుంబాలకు ఒక బృందాన్ని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మంగళవారం రాత్రి 8 గంటల వరకే బృందాల వివరాలను ఇవ్వాలని, ఈనెల 2న ఈ బృందాలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ శిక్షణ కార్యక్రమానికి ఎంపిక చేసిన సిబ్బంది అందరూ హాజరయ్యేలా చూడాలన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించి ప్రస్తుతం ఆయా నియోజకవర్గాల వారిగా వివరాలను సమర్పించాలని, దసరా నాటికి లబ్ధిదారులందరినీ గుర్తించి దసరాకు వాటిని లబ్ధిదారులకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

దసరా కానుకగా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు...

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కుటుంబ డిజిటల్ కార్డు పై జిల్లా కలెక్టర్లకు దిశా నిర్దేశం చేస్తూ ప్రతి మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లే ప్రతి కుటుంబానికి ఒక డిజిటల్ కుటుంబ కార్డు ఉండేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని, ఈ విషయంపై ఇటీవల కుటుంబ కార్డులు అమలు చేస్తున్న నాలుగు రాష్ట్రాలలో సీనియర్ అధికారులతో అధ్యయనం చేయించడం జరిగిందని, పైలెట్ పద్ధతిన అసెంబ్లీ నియోజకవర్గం నుండి పట్టణ ప్రాంతంలో 2, గ్రామీణ ప్రాంతంలో రెండు గ్రామాలను తీసుకొని ముందుగా సర్వే చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఏ ఒక్క ఇంటిని వదిలిపెట్టకూడదని ప్రతి ఇల్లు ఒక కుటుంబ డిజిటల్ కార్డు కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్ ఆర్ ఎస్ పై రెవెన్యూ శాఖమంత్రి మాట్లాడుతూ నిజంగా అర్హత ఉన్న వాటాన్నిటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా 64,000 ఇండ్లు పూర్తయ్యాయని, లబ్ధిదారులను గుర్తించి దసరా కానుకగా ఇచ్చేందుకు చర్యలు చేపట్టాల్సిందిగా ఆదేశించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించి సన్నధాన్యానికి ప్రత్యేకంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణ చంద్ర, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే భవిష్యత్తు ముడిపడి ఉంది: ఎంపీడీఓ



నవతెలంగాణ-చివ్వెంల

పరిశుభ్రతతోనే భవిష్యత్తు ముడిపడి ఉందని ఎంపీడీఓ చక్రాల సంతోష్ కుమార్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయం, ఐటిసి ఎంఎస్ కే -గ్రీన్ కాస్ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన స్వచ్ఛహి సేవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అదే క్రమంలో మండల పరిషత్ కార్యాలయంలో ఉన్నటువంటి చెత్తను తొలగించే కార్యక్రమం చేశారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులు , మండల పరిషత్ సిబ్బంది, ఆశ కార్యకర్తలు, ఉపాధి హామి సిబ్బంది, గ్రీన్ క్రాస్ సంస్థ ప్రజలందరితో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐటిసి-గ్రీన్ క్రాస్ సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ తండు నాగరాజు, ఎంపిఓ దయాకర్, ఏపీఓ నాగయ్య, హెల్త్ డిపార్ట్మెంట్ అధికారి విజయ సారధి, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు ,మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామపంచాయతీ ప్రతినిధులు, భూక్య వెంకన్న పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ సంబరాలు

నవతెలంగాణ -మిర్యాలగూడ

పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ లో గల చైతన్య పాఠశాల ఇంగ్లీష్ మీడియం లో మంగళవారం తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాలలో పాఠశాల లోని నర్సరీ నుండి పదవ తరగతి వరకు విద్యార్థులు పాల్గొని అనేక పరిమాణాలలో బతుకమ్మలను తయారుచేసి (పేర్చి) ఆకర్షణగా నిలిచారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఉత్సాహంగా బతుకమ్మ సంబరాలలో హాజరైనారు. అద్భుతంగా తయారుచేసిన బతుకమ్మలకు బహుమతులను చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్ జయంతి, కరస్పాండెంట్ ఆర్. నర్సిరెడ్డిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



శిష్య పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

మిర్యాలగూడపట్టణంలోని శిష్య పాఠశాలలో బతుకమ్మ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు బతుకమ్మ లు పేర్చి ఆటా పాటలతో సంబురాలు చేసుకున్నారు. బతుకమ్మ గురించి పాఠశాల ప్రిన్సిపాల్ అలుగుబెల్లి శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ అలుగుబెల్లి శిరీష మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతికగా బతుకమ్మ వేడుకలు జరుపుకుంటారని తెలిపారు. విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి 2116, ద్వితీయ బాహుమతి 1116, తృతీయ బహుమతి 516 నగదును ఎం ఈ ఓ బాలు నాయక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లిటిల్ ఫ్లవర్ లో అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు

రాబోయే బతుకమ్మ ను పురస్కరించుకొని ముందస్తుగా స్థానిక హౌసింగ్ బోర్డు లోని లిటిల్ ఫ్లవర్ హై స్కూలు ఆవరణ లో బతుకమ్మ సంబరాలు చానా ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రజల ముఖ్య పండుగ బతుకమ్మ ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి లావూరి బాలు నాయక్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కె. కె. జయరాజన్, వైస్ ప్రిన్సిపాల్ జిన్సీ జయ రాజన్, పాఠశాలల హెడ్ మాస్టర్ టి. సుజయ్ కుమార్ ట్రాస్మా జిల్లా కార్య దర్శి గాదే రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

పెద్దవూర : మండలంలోని వెల్మ గూడెం జెడ్పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ముందస్తుగా సద్దుల బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిదేళ్ళ శ్రీనివాస్ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వసంత్ కుమార్, హిమవంత్ రెడ్డి,రామకృష్ణారెడ్డి, రామాంజిరెడ్డి,సమత,శకుంతల, వెంకటయ్య,లెనిన్ బాబు,పిఈటి సూర్యనారాయణ,రికార్డు అసిస్టెంట్ ఆయిషా క్రాఫ్ట్‌పాల్గొన్నారు.

గీతావిద్యాలయంలో బతుకమ్మ సంబరాలు

చండూరు : స్థానిక పాఠశాల గీతావిద్యాలయంలో ముందస్తు గా బతుకమ్మసంబరాలను నిర్వహిం చారు . ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ పోలోజు నరసింహ చారి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు .

మండలంలోని కొండాపురం లోని ఎంపీయూపీఎస్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూతం ముత్యాలు, ఉపాధ్యాయులు అక్కినపల్లి భద్రయ్య, కట్ట రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సన్ షైన్ పాఠశాలలో ఘనంగా ఎంగిలిపువ్వు బతుకమ్మ

స్థానిక సన్ షైన్ పాఠశాలలో ఎంగిలి పువ్వు బతుకమ్మను ఘనంగా నిర్వహించారు. మంగళవారం విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు అందరూ కలిసి తీరొక్క పువ్వును సేకరించి వాటి గురించి వివరిస్తూ బతుకమ్మను పేర్చి ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు, దుర్గాదేవి యొక్క నవ రూపాలను ప్రదర్శిస్తూ అద్భుతమైన నీ నృత్య ప్రదర్శన చేశారు. బతుకమ్మ పాటలతో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయురాల్లు అందరూ కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న మాట్లాడుతూ

తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అని అన్నారు. పువ్వుల యొక్క విశిష్టతను తెలియజేస్తూ బతుకమ్మ కార్యక్రమాల ద్వారా పిల్లల్లో తమ తోటి వారితో కలిసిమెలిసి ఉండడం ద్వారా సమాజ స్పృహ పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



నకిరేకల్ : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో మంగళవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు ఢిల్లీ యాదయ్య మాట్లాడారు. ఉత్తమంగా బతుకమ్మలను పేర్చిన విద్యార్థినిలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు హరిత, నాగు, ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీనివాస చారి , శంకర్, నరసింహ చారి, శివశంకర్ , శ్రీను, ఉపేందర్, సతీష్, సిబ్బంది వెంకన్న ,సయ్యద్, సుదర్శన్, కార్తీక్ విద్యార్థులు పాల్గొన్నారు. నకిరేకల్ మండలం పాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వంటల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు లింగాల నగేష్, పి. నరసింహమూర్తి, కల్పన, సయ్యద్ పాల్గొన్నారు. నకిరేకల్ పట్టణంలోని ఉద్దీపన పివిఎం పాఠశాలలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ప్రధానోపాధ్యాయులు జి. భద్రయ్య, ఉద్దీపన అకాడమీ సలహాదారు రామకృష్ణ, ఉపాధ్యాయులు శ్రీలత, నాగమణి , ఉషశ్రీ, సోనీ, షైనీ, సంధ్య, స్వాతి, రామయ్య, యాదగిరి, జీవన్ ,డేవిడ్, బాలస్వామి పాల్గొన్నారు.

నల్లగొండ ప్రతినిధి : మాత్మ గాంధీ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం సమన్వయకర్త డాక్టర్ మద్దిలేటి పసుపుల అధ్యక్షతన తెలంగాణ పండగ బతుకమ్మ సంబరాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య కొప్పుల అంజిరెడ్డి మాట్లాడారు. అనంతరం బతుకమ్మలను తయారుచేసిన అధ్యాపక అధ్యాపకేతర బృందాలను ప్రత్యేకంగా అభినందించి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాల ప్రిన్సిపాల్ లు డాక్టర్ ప్రేమ్ సాగర్, డాక్టర్ వెంకట రమణారెడ్డి , అరుణ ప్రియ , డాక్టర్ ఉపేందర్ రెడ్డి గారు ఎగ్జామినేషన్ హాస్టల్ డైరెక్టర్ డాక్టర్ దోమల రమేష్ , అసిస్టెంట్ రిజిస్టర్ మాధవి , ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఎన్. శేఖర్, డాక్టర్ ఒగ్గు సైదులు, డాక్టర్ శ్రీనివాసు, హరికిషన్ రావు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు పాల్గొన్నారు.



అత్యుత్తమ సేవలకు ఉత్తమ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ గా కర్నాటి రమేష్ కు అవార్డు

నవతెలంగాణ-మిర్యాలగూడ

లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ అధ్యక్షులుగా కర్నాటి రమేష్ నేతృత్వంలో విస్తృతంగా వివిధ సేవలను అందించారు. కర్నాటి రమేష్ అధ్యక్షులుగా అందించిన అత్యుత్తమ సేవలకు గాను లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడకు "ఉత్తమ క్లబ్" గా ఉత్తమ ప్రెసిడెంట్ గా కర్నాటి రమేష్ కు ప్రశంసా పత్రాన్ని, అవార్డును లయన్స్ క్లబ్ డిస్టిక్ మాజీ గవర్నర్ కేఎస్ ప్రసాద్ ద్వారా అందుకున్నారు. కర్నాటి రమేష్ ఆధ్వర్యంలో ఒక నెల రోజులపాటు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగుల వెంట వచ్చే సహాయకులకు ఉచిత అల్పాహార వితరణ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా పట్టణ, మండలంలోని వివిధ పాఠశాలలకు విద్యార్థులకు అవసరమయ్యే పరికరాలను, నోట్ పుస్తకాలను అందజేశారు. తన అధ్యక్ష పదవి కాలంలో కర్నాటి రమేష్ చేసిన సేవలకు ప్రశంసలు అభినందనలను అందుకున్నారు. సోమవారం రాత్రి మిర్యాలగూడ పట్టణంలోని వైష్ణవి గ్రాండ్ జరిగిన మిర్యాలగూడ లయన్స్ క్లబ్ సమావేశంలో అవార్డు ప్రశంస పత్రం రమేష్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో లయన్ లీడర్స్ ముక్కపాటి వెంకటేశ్వరరావు, డాక్టర్ జాడి రాజు,గుండా గోపాలకృష్ణ, వాస్తు మల్లారెడ్డి, మీల్స్ ఆన్ వీల్స్ ప్రోగ్రాం చైర్మన్ డైమండ్ శ్రీనివాస్, న్యాయవాది రవీందర్ రెడ్డి, కె అనంతరెడ్డి, అభ్యాస్ విద్యాసంస్థల చైర్మన్ వంగల నిరంజన్ రెడ్డి, లయన్స్ క్లబ్ ప్రస్తుత అధ్యక్షులు ఎనగండ్ల లింగయ్య, బి. ఎం. నాయుడు, సాధినేని శ్రీనివాసరావు, సామా శ్రీనివాస్ తదితర లయన్ లీడర్లు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యం చేరాలంటే కష్టపడి చదవాలి



నవతెలంగాణ-మర్రిగూడ

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరాలంటే కష్టపడి చదవాలని ఎంఈఓ బిట్టు శ్రీనివాస్ అన్నారు.సోమవారం మండలంలోని ఎరగండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డ్రగ్స్,గంజాయి మరియు పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ప్రస్తుతం కష్టపడి చదివితే రేపు భవిష్యత్ తరాలకు బాటలవుతారన్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు , పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాలతి,ఉపాధ్యాయులు ఎం. మూర్తి,శ్రీనివాస్ రెడ్డి,ఉదయశ్రీ,జ్యోతి,నరేష్,తదితరులు పాల్గొన్నారు.

దసరా సెలవులను ప్రయివేటు టీచర్లకూ వర్తింపజేయాలి

- డీఈఓకు తెలంగాణ ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ ఫెడరేషన్ వినతి



నవ తెలంగాణ-సూర్యాపేట

జిల్లాలో ఉన్న ప్రయివేట్ కార్పొరేట్ స్కూల్ టీచర్లకు కూడా దసరా సెలవులు అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ జె.నర్సింహరావు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక డీఈవో కార్యాలయంలో డీఈవో అశోక్‌కు వినతిపత్రం అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు. జిల్లాలో ఉన్న ప్రయివేటు పాఠశాలలు కొన్ని విద్యార్థులకు మాత్రమే మొత్తం సెలవులు ఇచ్చి, టీచర్స్‌కి సెలవులు ఇవ్వడం లేదన్నారు. సెలవులు ఇవ్వని వాటిపై చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీరబాబు, రాజశేఖర్ పాల్గొన్నారు.

అక్రమంగా పట్టా చేయించుకున్నారంటూ ఆందోళన



నవతెలంగాణ-సూర్యాపేట

తమ 3 ఎకరాల వ్యవసాయ భూమిని అక్రమంగా పట్టా చేయించుకొని తిరిగి ఇవ్వాలని అడిగితే వేధింపులకు గురిచేస్తున్నారంటూ.. బాధితుడు కుటుంబంతో కలిసి ఆందోళన చేపట్టిన ఘటన మంగళవారం స్థానిక గాంధీనగర్‌లో చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. చింత అబ్బురాములుకు 340 సర్వే నంబరులో 3 ఎకరాల వ్యవసాయ భూమి ఉందని, ఆ భూమిని మాజీ సర్పంచ్ ఉగ్గం బుచ్చిరాములు అక్రమంగా పట్టాచేయించుకొని విక్రయించేందుకు చూస్తున్నాడని ఆరోపించారు. దీనిపై పైఅధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోవడంతో ఉగ్గం బుచ్చిరాములు ఇంటిముందు ఆందోళన చేపట్టినట్టు తెలిపారు. తమకు న్యాయం చేయాలని కోరారు.

ప్రతి ఒక్కరూ వయొవృద్ధులను గౌరవించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



నవ తెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ప్రతి ఒక్కరూ వయోవృద్ధులను గౌరవంగా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ద్వారా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ అదనపు కలెక్టర్ బిఎస్ లతతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ మాట్లాడుతూ తల్లిదండ్రుల పోషణ ,సంరక్షణ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని, వయోవృద్ధులు ఆరోగ్యం, ఆస్తిని ఎప్పుడూ కాపాడుకోవాలని కలెక్టర్ తెలిపారు. సూర్యాపేట పట్టణంలో వయోవృద్ధుల సంక్షేమం కొరకు భవన నిర్మాణాన్ని డిసెంబర్ కల్లా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ప్రతి శుక్రవారం వయోవృద్ధులు ఆర్డీవో కార్యాలయంలో తమ సమస్యలపై దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి రెవెన్యూ డివిజన్‌కి ఒక కమిటీ ఏర్పాటు చేసి వయోవృద్ధుల సమస్యలను సత్వరం పరిష్కరిస్తామని కలెక్టర్ తేజస్ అన్నారు. వయోవృద్ధులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వయోవృద్ధులందరికీ కలెక్టర్ స్వయంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో డిడబ్ల్యు ఓ నర్సింగరావు, ఆర్డిఓ వేణుమాధవ్, డిఎస్పి రవికుమార్, వయోవృద్ధుల సంఘం అధ్యక్షులు రాంబాబు, సెక్రెటరీ అమీర్ ఖాన్, ఓల్డ్ ఏజ్ హోమ్ ఇన్చార్జ్ సత్యనారాయణ, విజయమ్మ ,సావిత్రమ్మ, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీ రేషన్ కార్డులివ్వాలి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు

నవతెలంగాణ-నేరేడుచర్ల

అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నేరేడుచర్ల మండలంలోని మేడారం గ్రామంలో నిర్వహించిన సీపీఐ(ఎం) గ్రామ మహాసభలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ముఖ్యంగా పేద ప్రజలు రేషన్ కార్డులు లేక సొంత గృహాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత పది సంవత్సరాల నుండి తెలంగాణలో రేషన్ కార్డులు జారీ చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రేషన్ కార్డుల జారీ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిరికొండ శ్రీను సీనియర్ నాయకులు అరబండి శ్రీరామయ్య, అరబండి భూషయ్య, కట్టా మధు, మామిడి నాగ సైదులు, మామిడి జానకి రాములు, లొడంగి వీరబాబు, సెనగాని సైదులు, మండలి భిక్షం, ఖమ్మంపాటి పాపులు, అరి బండి జగ్గయ్య పాల్గొన్నారు.

ప్రముఖ విద్యావేత్త దరిపల్లి అనంతరాములు జ్ఞాపకార్థం అవార్డుల పురస్కారం

- సాంఘిక నాటకం అలలు లేని సముద్రం



నవతెలంగాణ-భువనగిరి

దరిపల్లి అనంతరాములు గారి జ్ఞాపకార్థం స్వర్గీయ కత్తి కాంతారావు కళాపరిషత్ వారు సమర్పించు దరిపల్లి నవీన్‌కుమార్, దరిపల్లి ప్రవీణ్ కుమార్, దరిపల్లి కిరణ్ కుమార్ సౌజన్యంతో అలలు లేని సముద్రం సాంఘిక నాటకాన్ని ప్రముఖ రచయిత శ్రీ తిరునగరి శ్రీనివాస్, గౌరవ అతిథి రవి హెచ్ఎంటీవీ ఆలేరు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తిరునగరి శ్రీనివాస్ మాట్లాడుతూ భక్త మార్కండేయ నాట్యమండలి స్థాపించిన నాటి నుండి ఎన్నో పౌరాణిక నాటికలు చేసినారని, తద్వారా ఎన్నో అవార్డులను ఈ సంస్థ ఆధ్వర్యంలో తీసుకున్నారన్నారు.కృషి ఐటీఐ శ్రీ సాయి కృప కళాశాల చైర్మెన్ దరిపల్లి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ అంతరించిపోతున్న సురభి , పౌరాణిక, సాంఘిక, నాటికలకు జాతీయ రంగస్థల నటులు అంతర్జాతీయ స్థాయి అవార్డు గ్రహీత టి. రాము జీవం పోస్తున్నారని తెలిపారు.మా తండ్రిగారు ప్రముఖ విద్యావేత్త దరిపల్లి అనంతరములు జ్ఞాపకార్థం నేడు మా కళాశాల ప్రాంగణంలో సాంఘిక నాటకం నిర్వహించినందుకు మాకు ఎంతగానో సంతోషంగా ఉందన్నారు.అలలు లేని సముద్రం సాంఘిక నాటకం పాత్రదారులకు దరిపల్లి అనంత రాములు జ్ఞాపకార్థం అవార్డులను ముఖ్య అతిథులు తిరునగరి శ్రీనివాస్, రవి, దరిపల్లి ప్రవీణ్‌కుమార్ చేతుల మీదుగా తెలంగాణ ముద్దుబిడ్డ రామ శర్మకు, కళా ప్రపూర్ణ కె.విశ్వనాథ్, శ్రీ రామ శర్మకు, శ్రీ విశ్వనాథ్ లకు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో తారాగణం కుందుర్తివెంకటకృష్ణ, గురుమూర్తి, సుందరమ్మ, సురభి శేషుకుమారి, సురభి ప్రియాంక, కత్తి సుందరమ్మ, త్రిమూర్తులు, గోవిందు, రాము, ఇంద్ర, శ్రీకాంత్ పాల్గొన్నారు.


పురుగుమందుల కొనుగోలులో జాగ్రత్తలు తీసుకోవాలి



నవ తెలంగాణ -కేతపల్లి

రైతులు పురుగుమందుల కొనుగోలులో జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి. పురుషోత్తం అన్నారు. మండల కేంద్రంలో ఉన్న రైతు వేదిక లో మంగళ వారం రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పురుగుమందులు కొనుగోలు సమయంలో తప్పనిసరిగా పురుగుమందు డబ్బాలపై ఉన్న సమాచారాన్ని పరిశీలించి కొనాల్సిందిగా తెలిపారు. పురుగుమందులు తగిన మోతాదులోనే వాడాలని తెలియచేసారు. అధిక మోతదులో వాడడం వలన మందు వృధాతో పాటుగా పురుగు మందుల అవశేషాలు పంట మీద మిగిలిపోతాయి పంట నాణ్యత తగ్గుతుందని తెలిపారు.రైతులు పురుగుమందులు పిచికారీ సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు.తద్వారా పంట నాణ్యతను మరియు పర్యావరణ సమతుల్యత కాపాడబడుతుందని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో ఏఇఓ బాలరాజ్, నాగరాజు,ఉమేష్ , వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతు సోదరులు పాల్గొన్నారు.

రైతులకు శిక్షణ



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని కూనూర్ గ్రామంలో "ప్రత్తిలో గులాబీ రంగు కాయ తొలిచే పురుగు, కాయ కుళ్ళు తెగులు యాజమాన్యం అనే అంశంపై ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.అనిల్‌కుమార్ మాట్లాడారు. గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా గ్రామీణ భాగస్వామ్య విశ్లేషనాత్మక సదస్సుపై అవగాహన కల్పించారు. గ్రామంలో గల వనరులను, నేలరకాలను, వివిధ పంటలను, కాలక్రమేణా గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి అంశాలను వివరిస్తూ, రైతులు అధిక దిగుబడికి పాటించవలసిన మెళకువలను వివరించారు.పత్తిపంటలో ఈ దశలో గులాబీరంగు, కాయ తొలిచే పురుగు,కాయ కుళ్ళు సోకే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయన్నారు.వాటి యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు.శాస్త్రవేత్త కె.మమత మాట్లాడుతూ పత్తిలో మెగ్నీషియం లోపం, పూత పిందె రాలడం వంటి సమస్యలకు తగు సలహాలను, సూచనలను తెలియజేసారు. సమగ్ర పోషకయాజమాన్యం యొక్క ప్రాముఖ్యతను, పచ్చి రొట్ట పంటలను, భాస్వరాన్ని కరిగించే ఎరువులు, సేంద్రీయ ఎరువుల వాడకం, సింగిల్ సూపర్ ఫాస్ఫేట్‌ను వరి కొయ్యలను మురగ బెట్టేందుకు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూనూరు గ్రామ వ్యవసాయ కళాశాల విద్యార్థినులు సాయి నిఖిత,ఇంద్రాణి, సిందూజ, మహేశ్వరి, గ్రామ అభ్యుదయ రైతులు శివానంద్, అరులయ్య, జయరాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వానకాల పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

నవతెలంగాణ - నాంపల్లి

మండలంలో వ్యవసాయ అధికారులు నమోదు చేసిన వానాకాల పంటలను మండలంలోని పగిడిపల్లి గ్రామంలో మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారి శ్రావణ్ కుమార్ పరిశీలించడం జరిగింది. ప్రత్తి ,వరి,ఇతర పంటలను సర్వే నంబరు వారిగా పరిశీలించి రైతులకు తగు సూచనలు చెయ్యడం జరిగింది. ప్రత్తి లో రసం పీల్చు పురుగుల ఉనికిని గమనించిన యెడల రైతులు మోనో క్రోటోఫాస్ ం ఎసిఫేట్ పురుగు మందుని కలిపి పిచికారీ చేయాలని సూచించారు. అదే విదంగా రుణమాఫీ కోసం మండలంలో రేషన్ కార్డు లేని కుటుంబ నిర్ధారణ కానీ 159 మంది రైతులు రెండు మూడు రోజులలో కుటుంబ నిర్ధారణ చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మల్లేష్ , వ్యవసాయ విస్తరణ అధికారి నవీన్ , రైతులు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ సర్వే పరిశీలన

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



మండలకేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన దృశ్యం మాద్యమ కార్యక్రమంలో మంగళవారం వ్యవసాయ భువనగిరి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు వెంకటేశ్వరరావు రైతు రుణమాఫీ సర్వేను పరిశీలించారు.అనంతరం మండలపరిధిలోని పుట్టపాక గ్రామంలోని పంట పొలాలను సందర్శించి పరిశీలించారు.అక్కడి రైతులతో మాట్లాడారు .క్షేత్రస్థాయిలోని రైతుల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో మండలవ్యవసాయఅధికారి ఎస్.పావని,ఏఈఓలుసైదులు, శివకుమార్,నవీన్, స్వప్నిక, సోమప్ప,అనురాధ,పలువురు రైతులు పాల్గొన్నారు.

హైడ్రా పేరుతో పేదల ఇండ్లను తొలగిస్తే ఊరుకోం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



హైడ్రా పేరుతో పట్టణంలోని సద్దల చెరువు పక్కన ఉన్న ఇందిరా నగర్‌లో ఉన్న పేదల ఇండ్లను కూలిస్తే చూస్తూ ఊరుకోమని, వారికి సీపీఐ(ఎం) అండగా ఉంటుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. మంగళవారం సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక 30 వ వార్డులోని ఇందిరా నగర్‌లో పేదలను కలిసి వారికి సంఘీభావం ప్రకటించి ఆయన మాట్లాడారు. హైడ్రా పేరుతో పట్టణంలోని సద్దల చెరువు పక్కన ఉన్న పేదల ఇండ్ల వద్ద అధికారులు మార్కింగ్ చెయ్యడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. గత 60, 70సంవత్సరాల క్రితం కొనుగోలు చేసుకుని ఇండ్లకు కరెంటు, నీళ్ల, డోర్ నెంబర్లు తీసుకొని జీవిస్తున్న పేద, మధ్యతరగతి ప్రజల జోలికి రావడం కరెక్ట్ కాదన్నారు. తక్షమే అధికారులు పెట్టిన మార్కింగ్ లు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమేఈ చర్యలను ఉపసంహరించుకోవాలని లేనియెడల పేదలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులువీరబోయిన రవి, చిన్నపంగి నరసయ్య, వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, పట్టణ నాయకులు బొమ్మిడి లక్ష్మీనారాయణ, షేక్ జహంగీర్ ,కోడి ఎల్లయ్య, ఉప్పల రమేష్, కూసు బాలరాజ్, స్థానికులు పద్మ, కవిత, శివరాత్రి ప్రమీల, సూరారపు పద్మ, సంధ్య పాల్గొన్నారు.

పట్టుదల, ఆత్మవిశ్వాసం ఆమెను లక్ష్యం చేరేలా చేశాయి

- భర్త ప్రోత్సాహంతో మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన పారిజాత

నవతెలంగాణ-రామన్నపేట



లక్ష్యం ఏదైనా పట్టుదల ఆత్మవిశ్వాసం మెండుగా ఉండడంతో పాటు ఆమె లక్ష్యానికి భర్త ప్రోత్సాహం తోడైంది. దీంతో అవి భారత పౌరులను తీర్చిదిద్దే, ఎంతో ఉన్నతమైన టీచర్ ఉద్యోగాలను సాధించి తన కలను సాకారం చేసుకుంది. జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగడానికి వైవాహిక జీవితం ఎంత మాత్రం అడ్డుకాదని నిరూపించి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి అందరిచేత షభాష్ అనిపించుకొని, ఆమెలాంటి ఎందరికో మార్గదర్శకంగా నిలిచింది గోరంట్ల పారిజాత. రామన్నపేట పట్టణానికి చెందిన సాధారణ గృహిణి గోరంట్ల పారిజాత.చౌటుప్పల్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారు. భర్త నాగరాజు పారిజాత వివాహం జరిగే నాటికి ఎమ్మెస్సీ (కెమిస్ట్రీ) పూర్తిచేసింది.ఉపాధ్యాయురాలు కావాలనే మక్కువతో బాగా చదవాలని నిర్ణయించుకుంది. అప్పటికే ఇద్దరు పిల్లల సంరక్షణ బాధ్యత వారిపై ఉన్నా పారిజాత తీసుకున్న నిర్ణయాన్ని భర్త నాగరాజు సమర్థించి ఆమెను ప్రోత్సహించాడు.భర్త ప్రోత్సాహాన్ని అందుకున్న ఆమె పట్టు వదలని విక్రమార్కుడిల 2016లో డీఐఈడీ, 2018లో బీఈడీ, 2022లో ఎంఏ తెలుగు పూర్తి చేసింది. ఆ తర్వాత జరిగిన టెట్, టిఎస్ సెట్, నెట్ లలో ఉత్తీర్ణత సాధించింది.పట్టుదలతో డీఎస్సీ 2024లో నోటిఫికేషన్ జారీ కావడంతో లక్ష్యానికి పదును పెట్టింది. రోజు 16 గంటలు శ్రమించి బాగా చదువుకొని డీఎస్సీ 2024 ఫలితాలలో యాదాద్రి జిల్లాలో స్కూల్ అసిస్టెంట్ (తెలుగు) 16వ ర్యాంకు, లాంగ్వేజ్ పండిట్ 13వ ర్యాంకు, సెకండరీ గ్రేడ్ టీచర్ 24 ర్యాంకులను సాధించి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు పొందడంతో కుటుంబ సభ్యులతో పాటు పట్టణ ప్రజల మండలను అందుకుంది.

కుటుంబ సభ్యుల ప్రోత్సాహం, తోడుపాటు నాకు పుష్కలంగా లభించాయి.
గోరంట్ల పారిజాత

నా మొదటి ప్రయత్నంలో గురుకుల ఉద్యోగాలు స్వల్ప మార్కులతో తప్పిపోవడంతో నాలో మరింత పట్టుదల పెరిగింది. మరి ప్రయత్నం చేయిదార్చుకోవద్దని పట్టుదలకు డీఎస్సీ 2024 నోటిఫికేషన్ రాగానే తిరిగి ప్రిపరేషన్ మొదలుపెట్టాను. ఒకేసారి మూడు ఉద్యోగాలకు ప్రిపేర్ అయ్యాను ఒక నిర్దిష్టమైన ప్రణాళికను ఏర్పరచుకొని రోజుకు కనీసం 16 గంటలు ప్రశాంత వాతావరణంలో చదువుకున్నాను. సొంతంగా నోట్స్ ప్రిపేర్ చేసుకొన్నాను. తెలుగు అకాడమీ బుక్స్ ఎంతగానో తోడ్పడ్డాయి. మోడల్ పేపర్స్ ప్రాక్టీస్ చేయడం నాకు ఎంతగానో ఉపయోగపడింది. స్కూల్ అసిస్టెంట్ లాంగ్వేజ్ పండిట్ ఎస్జిటి ఈ మూడు ఉద్యోగాలు సాధించడం నాకు సంతోషంగా ఉంది. ఇంతటితో ఆగకుండా డిగ్రీ కళాశాల అధ్యాపకురాలును కావాలని లక్ష్యం కూడా పెట్టుకున్నా.మా అత్తమామల సహకారం ఉంది.

రోడ్డు ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్ గుర్తింపు

- ఎస్పీ శరత్ చంద్ర పవార్

నవతెలంగాణ -నల్లగొండ ప్రతినిది



రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రమాదాల నివారణకై ఆయా ప్రాంతాల లో బ్లాక్ స్పాట్ గా చర్యలు చేపడుతున్నట్లు ఎస్పీ శరత్ చంద్ర పవార్ పేర్కొన్నారు. మంగళవారం చర్లపల్లి బైపాస్,బ్లాక్ స్పాట్ సందర్శించి పరిశీలించారు. ప్రమాదాల కారణాలను గుర్తించి అక్కడ అవసరమైన వేగ నియంత్రణ సూచికలు, బొల్లార్సు రేడియం స్టడ్స్, బ్లింకింగ్ లైట్స్, రేడియం స్టిక్కర్స్,సర్వీస్ రోడ్లు,పాదచారులు రక్షణ గోడలు పై సంబంధిత అధికారులతో మాట్లాడి పనులు ప్రారంభించారు. . తరుచూగా చెర్వు గట్టు వద్ద భక్తులు రోడ్డు దాటి క్రమంలో అధిక ప్రమాదాలు జరుగుతున్న ఎల్లారెడ్డి గూడెం చెర్వుగట్టు వద్ద,, అనపర్తి 12 వ బ్యాటలియన్ వద్ద పరిశీలించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు . జిల్లాలోని నేషనల్ హైవే ,స్టేట్ హైవే, ఆర్ అండ్ బి , పంచాయతి రాజ్ రోడ్లపై ఉన్న బ్లాక్ స్పాట్ లను గుర్తించి జిల్లా స్థాయి అధికారి జిల్లా ఎస్పి నల్లగొండ మండలం, అడిషనల్ ఎస్పీ, వేములపల్లి మండలం,నల్లగొండ డీఎస్పీ కేతపల్లి మండలం, మిర్యాలగూడ డిఎస్పి మిర్యాలగూడ మండలం, దేవరకొండ డిఎస్పి చింతపల్లి మండలాలను దత్తత తీసుకున్నట్లు తెలిపారు. రహదారి వెంట ఉన్న ఉన్న గ్రామాలలో విలేజి రోడ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేసి వారి ద్వారా కూడా ప్రమాదాలు జరగకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ శివ రాం రెడ్డి, రూరల్ యస్. ఐ సైదా బాబు, నార్కట్ పల్లి. ఎస్సై క్రాంతి డిటీఆర్బి రిటైర్ సిఐ అంజయ్య , రోడ్డు సేఫ్టీ ఇంజనీర్లు పాల్గొన్నారు.



గ్రామాల్లో పేరుకపోయిన ప్రజాసమస్యలను పరిష్కరించాలి

- సీపీఐ(ఎంజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

అధికారుల ప్రత్యేక పాలనల గ్రామాలలో ప్రజా సమస్యలకు పేరుకు పోయ యాని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజ్ అన్నారు. ఆలేరు మండలం శర్బనాపురంలో మంగళవారం గ్రామ శాఖ మహాసభ నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో కొనసాగుతున్న ప్రత్యేక అధికారుల పాలనలలో సమస్యలతో, ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన విధంగా నిధులు కేటాయించి, గ్రామాల్లో ఉన్న మౌలిక సమస్యలను పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గ్రామంలో మురికి కాలువలు, వీధిలైట్లు, మంచినీళ్ల సమస్యలు పెరుగుతున్నాయని,వాటిని పరిష్కరించాలని కోరారు.గ్రామంలోని 3వ వార్డులో మురికి కాలువ నిర్మాణం చేయాలని, శర్బనాపురం , కొల్లూరు రోడ్డు మరమ్మతుపనులు చేపట్టాలని డిమాండ్ చేశారు.గ్రామంలో ఇండ్లపై నుండి వెళు న్న 33/11 కేవీ విద్యుత్ వైర్లను మార్చాలని కోరారు. గ్రామాలలో రోజురోజుకు కోతుల, కుక్కల బెడద పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు ఆధ్వర్యంలో గ్రామ శాఖ నూతన కార్యదర్శిగా కారే రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

సీపీఐ(ఎం) విధానాలకు ఆకర్షితులై గ్రామానికి చెందిన ఇతర పార్టీలకు చెందిన అంగడి శ్రీనివాస్, సైదాపురం బాబు పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ , మండల కార్యదర్శి వర్గ సభ్యులు సూదగాని సత్య రాజయ్య,గ్రామ శాఖ కార్యదర్శి,కారే రాజు, బుగ్గ ఎర్రయ్య, సైదాపురం నర్సయ్య, సూధగాని మల్లేష్,అంగడి నగేష్ ,బుగ్గ నర్సయ్య, సూదగాని నరేందర్, కారె శ్రీకాంత్, గడ్డ మీది ప్రశాంత్, అంగడి కార్తీక్ కెక్కర్ల పెంటమ్మ ,బీసు లక్ష్మి కళమ్మ, సత్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్లను బహూకరించిన మాజీ సర్పంచులు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి మండలంలోని బండసోమారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గౌసనగర్ విద్యార్థులు నడిచి వస్తుండడంతో అది చూసి చదివించిన ఆ గ్రామ మాజీ సర్పంచులు కాటిక జంగయ్యయాదవ్, నాణెం కృష్ణగౌడ్ ఐదుగురు విద్యార్థులకు మంగళవారం సైకిళ్లను బహూకరించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధతో చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా పాఠాలు నేర్పి, ఫలితాలలో పాఠశాలపేరును జిల్లా స్థాయిలో మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.భవిష్యత్‌లో గౌసనగర్ నుంచి ఎంతమంది విద్యార్థులు వచ్చిన వారందరికీ సైకిల్ అందజేయనున్నట్లు తెలిపారు. పాఠశాల అభివృద్ధేధ్యేయంగా పనిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిర్మాణరంగ కార్మికుల సంక్షేమ బోర్డు రక్షణకోసం ఉద్యమించాలి

- నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ సభలో సలీం

నవతెలంగాణ -క్లాక్ టవర్



భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమ బోర్డు నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వ కుట్రలను తిప్పి కొట్టాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం పిలుపునిచ్చారు మంగళవారం శ్రీ సుందరయ్య సెంట్రింగ్ సొసైటీ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం సుందరయ్య భవన్లో జరిగింది. ఈ సందర్భంగా సలీం మాట్లాడతు భవన నిర్మాణ కార్మికులు అనేక సంవత్సరాలు పోరాడి వెల్ఫేర్ బోర్డు సాధించుకున్నారని ఆ వెల్ఫేర్ బోర్డు నుండి కార్మికులకు సుమారు 11 రకాల స్కీములు కార్మికులకు అందుతున్నా యని అందులో ప్రభుత్వం తన పని నుండి తప్పుకోవడానికి నాలుగు రకాల స్కీములను టెండర్ ప్రక్రియ ద్వారా ప్రైవేటు ఇన్సూరెన్స్ సంస్థలకు అప్పజెప్పి వెల్ఫేర్ బోర్డును నిర్వీర్యం చేసే కుట్ర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయని ఆరోపించారు. వెల్ఫేర్ బోర్డులో నిధులను అడ్వైజరీ కమిటీద్వారా కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలని, దారి మళ్లించిన నిధులను తిరిగి బోర్డులో జమ చేయాలని , ప్రమాద మరణం 10 లక్షలు, సాధారణ మరణం ఐదు లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 4 వార్డు కౌన్సిలర్ బోగరి ఆనంద్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోలే సత్యనారాయణ , పట్టణ అధ్యక్షులు సలివొజు సైదాచారి, సీనియర్ నాయకులు మాజీ అధ్యక్షులు బిరుదొజు రామాచారి, పాక మల్లయ్య , బచ్చలకూరి గురువయ్య, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు అనంతరం నూతన కమిటీ ఎన్నుకున్నారు.అధ్యక్షులు నోముల యాదయ్య కార్యదర్శి దేవరంపల్లి రామ్ రెడ్డి డైరెక్టర్లు జక్కలి సత్తయ్య, బత్తుల రవి, బొజ్జ సైదులు, పానుగంటి నాగరాజు, రాసమల్ల సైదులు, మన్నెశంకర్, కోఆప్షన్ సభ్యులు పికినీటి ముత్యాల చారి, చిత్రం అంతయ్య, ఆమంచి మధు, ప్రమాణ స్వీకారం చేశారు. మాజీ అధ్యక్షులు బచ్చలకూరి గురువయ్య , మాజీ ఉపాధ్యక్షులు పాక లింగయ్య, మాజీ డైరెక్టర్లు రాచకొండ గిరి ముక్కముల ముత్తయ్య , సోమనబోయిన యాదయ్య, నాంపల్లి వెంకన్న లకు సన్మానం చేసి వీడ్కోలు పలికారు.



రైతులకు రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలి

నవ తెలంగాణ -కేతపల్లి

ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బోళ్ల నరసింహారెడ్డి అన్నారు. మండలం కొప్పోలు గ్రామంలో సిపిఐఎం పార్టీ శాఖ మహాసభలను ఆ పార్టీ మండల నాయకురాలు బోల్ల జానకమ్మ జెండా ఆవిష్కరణ చేసి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలి అని డిమాండ్ చేశారు. ఆగస్టు 15 వరకు అందరికీ రుణమాఫీ చేశామని చెబుతున్నప్పటికీ రుణమాఫీ అందరికీ అమలు కాలేదన్నారు. రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు, సిపిఎంఆ పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య మండల మాజీ కార్యదర్శి లకపాక రాజు కర్ర బాలయ్య గాదె సత్తిరెడ్డి లక్ష్మమ్మ మరియమ్మ ఎల్లయ్య అయ్యన్న పాల్గొన్నారు.



ప్రజా సమస్యల పరిష్కారానికి అనునిత్యం పోరాటం

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్

నవతెలంగాణ-పాలకవీడు

ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ(ఎం) అనునిత్యం పోరాటం చేస్తుదని ఆ పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పాలకవీడు సీపీఐ(ఎం) శాఖా మహాసభ మాజీ సర్పంచ్ మీసాల కాశయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సభలో ఆయన మాట్లాడుతూ పాలకవర్గాలు రాజకీయాలను వ్యాపారమయంగా చేసి, ప్రజలను గ్రామంలో ముంచేత్తుతూ పాలను కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యప కేంద్రాన్ని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా మార్చి డాక్టర్లను, నర్సులను, తగిన సిబ్బందిని కేటాయించి వైద్య సేవలు అందించే విధంగా మంత్రి కృషి చేయాలని కోరారు. అనంతరం సిపిఎం పాలకవీడు గ్రామ శాఖ కార్యదర్శిగా మాతంగి ఏసురత్నం ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ మహాసభలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ పగడాల మట్టేష్, మాజీ సర్పంచ్ మీసాల కాశయ్య, మాతంగి ఏసురత్నం, దాసరి సైదులు, పొదిల అంజి,పొదిల సైదులు, పాస్టర్ సైదులు, మీసాల మట్టయ్యకుక్కడం వెంకటేశ్వర్లు, మీసాల సోములు పాల్గొన్నారు.

ఇంటిపై తెగిపడిన 33 కేవీ విద్యుత్ వైరు

- ప్రమాదం పొంచి ఉందని చెప్పినా
- పట్టించుకోని అధికారులు
- రూ.3లక్షలు ఆస్తి నష్టం

నవతెలంగాణ- కొండమల్లేపల్లి



విద్యుత్ వైరు తెగే ప్రమాదం పొంచి ఉందని ప్రజలు ముందే విద్యుత్ అధికారులకు చెప్పిన ఎవరు పట్టించుకోకపోవడంతో అధికారుల నిర్లక్ష్యం కారణంగా 33 కేవీ విద్యుత్ వైర్ తెగి ఓ ఇంటిపై పడిపోయి ఇల్లంతా షార్ట్ సర్క్యూట్ కి గురై ఇంట్లో ఉన్నటువంటి విద్యుత్తు వైర్లు, స్విచ్ బోర్డులు, ఎలక్ట్రికల్ పరికరాలు కాలిపోయి మూడు లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగిన సంఘటన మంగళవారం పట్టణంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే ..పట్టణంలోని హైదరాబాద్ రోడ్ వినాయక నగర్ కాలనీ మీదుగా 132 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ నుంచి నాంపల్లి మండలానికి 33 కెవి విద్యుత్ లైన్ ఉండడంతో కాలనీలో విద్యుత్ వైర్లు ఇండ్లకు తగిలేలా కిందికి వేలాడబడుతూ ఇండ్ల పై మీదుగా వైర్లు ఉండడంతో ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని కాలనీవాసులు ప్రజా ప్రతినిధులకు అధికారులకు చెప్పిన ఎవరూ పట్టించుకోలేదని ఓ విద్యుత్ స్తంభం పైన వైరు సగం కట్టయి ఉందని వైరు ఎప్పుడైనా తెగిపోయే ప్రమాదం ఉందని పలుమార్లు సంబంధిత విద్యుత్ అధికారులకు చెప్పినప్పటికీ అధికారులు ఎవరు పట్టించుకోకపోవడంతో సోమవారం మధ్యాహ్నం సమయంలో విద్యుత్ వైరు తెగి కాలనీకి చెందిన జేజాల రఘుమారెడ్డి ఇంటిపై పడిపోవడంతో ఇల్లంతా షార్ట్ సర్క్యూట్ కి గురై ఇంట్లో ఉన్నటువంటి విద్యుత్ వైర్లు స్విచ్ బోర్డులు ఫ్రిడ్జ్, టీవీ, ఫ్యాన్లు, ఎలక్ట్రికల్ పరికరాలు మొత్తం కాలిపోయాయి మూడు లక్షల రూపాయల ఆస్తి నష్టం వాటిల్లింది. ఈ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పినట్లు అయింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గాని ఈ విద్యుత్తు లైను ఇల్లు మీదగా ఉండకుండా వేరే రూట్ లో ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

పింఛన్ మహాప్రభో..

- పెన్షన్ల కోసం ఎదురుచూపులు
- ముగిసిన సెప్టెంబర్ నెల

నవతెలంగాణ - చండూరు



సెప్టెంబర్ నెల ముగియడంతో అక్టోబర్ ఫస్ట్ రావడంతో ఇంతవరకు పింఛన్ రాకపోవడంతో డబ్బుల కోసం వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళ, చేనేత కార్మికులు ఇలా డబ్బుల కోసం పెన్షన్ మహాప్రభో అంటూ ఎదురుచూస్తున్నారు. మరి కొంతమంది పోస్ట్ ఆఫీస్,పంచాయతీ కార్యదర్శుల చుట్టూ తిరిగి వెళుతున్నారు. ప్రతినెల 1వ తేదీ నుంచి 5 వరకు పంపిణీ చేయాల్సి ఉంటుంది. గత కొంతకాలంగా 10 నుండి 20 తారీకు మధ్యల వచ్చే పింఛన్ ఈసారి నెల గడిచిపోతున్నా లబ్ధిదారులకు చేరలేదు. సెప్టెంబర్ నెల ముగి సినప్పటికీ నేటికీ అందకపోవడంతో పింఛన్‌దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మండలంలో వృద్ధాప్య 1861, వితంతు 1,751 వికలాంగులు 801, గీతకార్మికులు 423,చేనేత కార్మికులు 261,ఒంటరి మహిళలు 134 , మొత్తం 5,231 వేల మంది పింఛనుదారులు ఉన్నారు. కొత్తగా పింఛన్ కోసం దాదాపు 1500 మంది ఇప్పటికే దరఖాస్తులు చేసుకున్నారు. ప్రస్తుతం వీరందరికీ రూ.2016లు నెల నెలా పింఛను అందుతుండగా..దివ్యాంగులకు రూ.30 16 వేలు అందుతోంది.

టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శిగా నాగేశ్వర్‌రావు



నవతెలంగాణ-మేళ్లచెరువు

మేళ్లచెరువులో ఎస్జీటీగా పనిచేయుచున్న టీఎస్‌యూటీఎఫ్ సీనియర్ నాయకులు ఎన్ నాగేశ్వరరావును సోమవారం సూర్యాపేటలో జరిగిన టీఎస్‌యూటీఎఫ్ 5వ జిల్లా మహాసభలో వరసగా మూడవసారి జిల్లా కార్యదర్శిగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములుకి సూర్యాపేట జిల్లా కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సోమయ్య, అనిల్ కుమార్‌లకు, టీఎస్‌యూటీఎఫ్ మేళ్లచెరువు మండల కమిటీ పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ సంఘాన్ని బలోపేతం చేయటంలో కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో మేళ్లచెరువు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ ఆంజనేయులు, శ్రీనివాస్ ఉపాధ్యక్షులు శ్రీమన్నారాయణ, కోశాధికారి వీరయ్య సీనియర్ నాయకులు వీరస్వామి ,జానీ, రహీం, రమేష్, సుధాకర్ పాల్గొన్నారు.

4.4 క్వింటాల బెల్లం, 9 లీటర్ల నాటు సారా స్వాధీనం

నవతెలంగాణ-హుజూర్ నగర్



హుజూర్నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 440 కేజీల నల్ల బెల్లం, తొమ్మిది లీటర్ల నాటు సార స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ జిన్నా నాగార్జున రెడ్డి తెలియజేశారు. మేళ్లచెరువు మండలం కొత్త తండాకు చెందిన ఓర్సు వీరస్వామి ఓర్స్ మంగమ్మ ద్విచక్ర వాహనంపై నాటు సారా తరలిస్తుండగా సారాతో పాటు ప్లాటినం ద్విచక్ర వాహనం సీజ్ చేశామన్నారు. అదే విధంగా చింతలపాలెం మండలం ఎర్రగుంట తండాకు చెందిన వాంకోడు రవి వాంకోడు నరేష్ మారుతి ఓమ్ని వాహనంలో 440 కిలోల బెల్లం ఐదు లీటర్ల సారాను తరలిస్తుండగా బెల్లం సారాతో పాటు వాహనాలు సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై దివ్య సిబ్బంది రుక్మారెడ్డి ధనుంజయ్ జయరాజు పాల్గొన్నారు.

పేదవిద్యార్థినికి ఎన్ఆర్ఐ చేయూత

నవతెలంగాణ-నూతనకల్

నిరుపేద విద్యార్థినికి పోటీ పరీక్షల నిమిత్తం విద్యను అభ్యసించేందుకుగాను ఆర్థిక సహాయం చేయడాన్ని అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి బి రాములు నాయక్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పెద్దనెమిల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థిని బిక్కుమల్ల గ్రామానికి చెందిన కొమ్ము పూజితకి యుఎస్ఏ ఎన్ఆర్ఐ తూమాటి భీష్మ రమాదేవిలు తన తల్లి కత్తురోజు పద్మమ్మ జ్ఞాపకార్థం పంపిన రూ.50 వేలను అందజేసి మాట్లాడారు. విద్యార్థిని ఈ సాయాన్ని కోచింగ్ ఫీజు హాస్టల్ ఫీస్‌కు ఉపయోగించుకొని ఉద్యోగం సాధించడానికి ప్రయత్నించాలని తెలిపింది. అనంతరం దాతను ప్రధానోపాధ్యాయులు డి.శివయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అరుణ అభినందించారు.

నవతెలంగాణ

సమాచార సేకరణను మాసోత్సవంగా జరపాలి

● **ఆర్టీఐ ఆక్టివిస్ట్...కొడారి వెంకటేశ్**

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

సమాచార హక్కు చట్టం-2005, ఏర్పడి రెండు దశాబ్దాలవుతున్న సందర్భంగా అక్టోబర్ మాసాన్ని సమాచార 'సేకరణ మాసోత్సవంగా' జరపాలని ఆర్టీఐ ఆక్టివిస్ట్, సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ కోరారు. మంగళవారం భువనగిరి జిల్లా హెడ్ పోస్టాఫీస్‌లో మొదటి సమాచార దరఖాస్తును రిజిస్టర్ పోస్టు చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.సమాచార హక్కు చట్టం-2005 , అక్టోబర్ 12 నుండి అమల్లోకొచ్చిన సందర్భాన్ని ఆయన గుర్తుచేశారు.సహ కార్యకర్తలు అక్టోబర్ 1 నుండి 31 వరకు ప్రతి రోజు ఆయా ప్రభుత్వ శాఖలకు సమాచారం కోసం దరఖాస్తు చేసి, సమాచారాన్ని సేకరించాలని పిలుపునిచ్చారు. పాలనలో పారదర్శకత జవాబుదారీతనం, అవినీతి రహిత సమాజం కోసం సమాచార హక్కు చట్టం -2005 ను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం 18 నెలలుగా ఖాళీగా ఉన్న సమాచార (చీఫ్) ప్రధాన కమిషనర్, సమాచార కమిషనర్లను, అన్ని అర్హతలు ఉన్న వారిని యుద్ధప్రతిపాదికన నియామకంచేయాలని ముఖ్యమంత్రిని కోరారు.సీఎం రేవంత్‌రెడ్డి గతంలో ఆర్టీఐ ఆక్టివిస్ట్‌గా చురుకైన పాత్ర పోషించారని తెలిపారు.ఆర్టీఐ చట్టం -2005ను సమర్థవంతంగా అమలుచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

పెరిగిన నిత్యావసర ధరలను నియంత్రించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పెరిగిన నిత్యావసర ధరలను నియంత్రించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ అన్నారు. మండలకేంద్రంలో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం చౌడబోయిన పరుశరాములు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ధరలు పెంచడం వల్ల సామాన్యులు ఇబ్బంది పడుతున్న పరిస్థితి నెలకొందన్నారు.నిత్యావసరాల ధరలను నియంత్రించాలని కోరుతూ బుధవారం, 11 గంటలకు ఆలేరులో బస్‌స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమం చేపడుతున్నామన్నారు.ప్రజలు, రైతులు, రైతు కూలీలు,కార్మికులు, శ్రమజీవులు, ప్రజలంతా పాల్గొని విజయవంతంచేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఆ పార్టీ మండలకార్యదర్శి చౌడబోయినకనకయ్య, సహాయశాఖ కార్యదర్శి తెడ్డుఆంజనేయులు, రవి, పోతుప్రవీణ్, గిరబోయినసామి, బొడ్డు ఆంజనేయులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇండ్లు, స్థలాలు, రేషన్ కార్డులివ్వాలి

నవతెలంగాణ-మోత్కూర్

పదేండ్లుగా ఎదురుచూస్తున్న పేదలందరికి ఇండ్లు,స్థలాలు, రేషన్‌కార్డులు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మోత్కూర్ మండలం పాటిమట్ల ఆ పార్టీ శాఖ మహాసభ రాచకొండ కనకయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ అధికారంలోకొచ్చిన వెంటనే ఇండ్లు,స్థలాలు,రేషన్ కార్డులు ఇస్తామని ఇచ్చిన హామీని నమ్మిన ప్రజలు, ఓట్లేసి గెలిపించారన్నారు.అధికారంలోకొచ్చి ఏడాదవుతున్నా రకరకాల కారణాలతో కాలయాపన చేస్తుందని, విమర్శించ్చారు. రైతు రుణమాఫీ చేస్తామని చెబుతున్న ప్రభుత్వం ఇప్పటివరకు కేవలం 60 శాతం మంది రైతులకు కూడా అమలుకాలేదన్నారు.ఈ కార్యక్రమంలో చేనేతకార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతికూమార్, ఆం పార్టీ మండలకార్యదర్శి గుండు వెంకటనర్సు, మండలకమిటీ సభ్యులు రాచకొండ కనకయ్య, కురిమిటియాదయ్య, దొండనాగరాజు, నారాయణ, కురిమిటి సోమయ్య, బండి రవి, మెతుకు సాయిలు, రాచకొండ వెంకటయ్య, నవీన్ పాల్గొన్నారు.

నవరాత్రి ఉత్సవాల పుస్తకావిష్కరణ

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో విజయదశమి సందర్భంగా పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నిర్వహించే దేవీ నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన పుస్తకాన్ని మంగళవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షులు సముద్రాల ధనయ మాట్లాడుతూ ఈనెల మూడవ తేదీ నుంచి 12వ తేదీ వరకు దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి పది రోజులుగా పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దాచేపల్లి నరేందర్, కోశాధికారి కె .శ్రీనివాస్, నీలం లక్ష్మయ్య, ఆర్. నరసింహ, టి. విటల్, కే .శ్రీనివాస్, దుండిగల్ అశోక్ ,బూరుగు శ్రీకాంత్, విజయ్ తదితర సంఘం నాయకులు పాల్గొన్నారు.

ప్రాథమికఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆస్పత్రిగా మార్చాలి

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూరులో ఉన్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని 30 పడకల ఆస్పత్రిగా మార్చాలని, పోస్ట్‌మార్టం సౌకర్యాన్ని కల్పించాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో అడ్మిస్ట్రేషన్ అధికారి జగన్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ 30 పడకల ఆసుపత్రిని, పోస్ట్‌మార్టం సౌకర్యాన్ని కల్పించినట్టయితే మోత్కూరు, గుండాల, ఆత్మకూరు (ఎం), అడ్డగూడూరు మండలాల ప్రజలకు మంచి సౌకర్యం ఉంటుందన్నారు.ఇందుకుసానుకూలంగా స్పందించిన ఏఓ జగన్ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు.

కుట్టు మిషన్ శిక్షణతో మహిళలకు స్వయం ఉపాధి

నవతెలంగాణ-సూర్యాపేట

కుట్టు మిషన్ శిక్షణతో మహిళలకు స్వయం ఉపాధి పొందవచ్చని 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని,లయన్స్ క్లబ్ రీజినల్ చైర్ పర్సన్ గండూరి కృపాకర్, లయన్స్ క్లబ్ ఆఫ్ స్ఫూర్తి చార్టర్ ప్రెసిడెంట్ ఇరిగి కోటేశ్వరి,పాస్ట్ ప్రెసిడెంట్ బీరవోలు హైమావతి లు అన్నారు. కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్, లయన్స్ క్లబ్ ఆఫ్ స్ఫూర్తి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక విద్యానగర్ గండూరి జానకమ్మ వాటర్ ప్లాంట్ నందు నిర్వహించిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంలో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు కుట్టు శిక్షణ సర్టిఫికెట్లు అందజేసి వారు మాట్లాడారు. ఈ శిక్షణకు మహిళలు ఒక్కొక్కరూ రూ 300 చెల్లించాల్సి ఉండేదని కానీ ఆ భారం వారిపై పడకుండా శిక్షకురాలుకి పదివేల వేతనం తన సొంత ఖర్చులతో ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట స్ఫూర్తి సెక్రటరీ సుమలత, ట్రెజరర్ డాకా విజయలక్ష్మి, మందడి రమాదేవి, కేతిరెడ్డి పద్మ, కొప్పు సందీప్, ముదులగర్ కళ్యాణ్, ఎండి, ఇస్మాయిల్, అనిల్, కుట్టు మిషన్ శిక్షకురాలు రేణుక పాల్గొన్నారు.

మన ఆరోగ్యం ..మన చేతుల్లోనే...



నవతెలంగాణ-రామన్నపేట

మన ఆరోగ్యం మనచేతుల్లో ఉండాలంటే వ్యక్తిగతపరిశుభ్రతతో పాటు పరిసరాలనుపరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి ప్రదీప్, అడిషనల్ జూనియర్ చందన సూచించారు.మంగళవారం స్థానిక కోర్టు ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలో పరిసరాలను పరిశుభ్రపరిచారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ చుట్టుపక్కల ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే దోమలు ఇతర అనారోగ్యం పాలు కాకుండా ప్రతి ఒక్కరూ స్వచ్ఛభారత్‌ను పాటించాలన్నారు. స్వచ్ఛభారత్ పాటించడం ద్వారా దేశం మొత్తం స్వచ్ఛంగా అనారోగ్యాలకు దూరంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.మజీద్, సీనియర్ అడ్వకేట్ ఉయ్యాల హనుమంతు గౌడ్, లింగయ్య మామిడి వెంకట్‌రెడ్డి, శ్రవణ్‌కుమార్, డేవిడ్, యాదాసు యాదయ్య, దినేష్, నోములస్వామి, అజీజ్, సూపరిం టెండెంట్లు నారగోని గంగాభవాని, బాలగోని శివరాజు, కోర్టు సిబ్బంది, న్యాయవాదులు పాల్గొన్నారు.

డీఎస్సీలో 34వ ర్యాంకు సాధించిన ప్రశాంతి

నవతెలంగాణ -నకిరేకల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లో నకిరేకల్ పట్టణానికి చెందిన జెల్లా ప్రశాంతి 34 ర్యాంకు సాధించింది. ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు గౌతమి పాఠశాలలో ఇంటర్మీడియట్ కాకతీయ జూనియర్ కళాశాలలో పూర్తి చేశారు. అదేవిధంగా డి ఈ డి ఏవీఎం కళాశాలలో డిగ్రీ పీజీ ఓపెన్ లో చదివి ఇలాంటి కోచింగ్ లేకుండా ఇంటి వద్ద పరీక్షకు సిద్ధమైనట్లు తెలిపారు తనకు 34 ర్యాంకు రావడానికి భర్త కిరణ్ కుమార్, అత్తమామలు, తల్లిదండ్రులు సహకారం అందించారని తెలిపారు.



భూమిని పేద ప్రజలకు పంపిణీ చేయాలి

నవతెలంగాణ-నల్లగొండ ప్రతినిధి

నార్కట్ పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో ఉన్నటువంటి ప్రభుత్వ భూమి సర్వే నెం 280లో, 10.09 ఎకరాల భూమిని పేదలకు పంచి ప్రభుత్వం ఇల్లు కట్టించి ఇవ్వాలని మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి ప్రభుత్వాన్ని కోరారు మంగళవారం ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో జరిగిన సమావేశంలో. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఇట్టి భూమిని గ్రామంలో ఉన్నటువంటి పేద ప్రజలను గుర్తించి పంపిణీ చేయాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఎర్రజెండాలు పాతి పోరాటం చేసినట్లు గుర్తు చేశారు . ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 1998 లో టిడిపి హయంలో ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు 200 మందికి పైగా అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నుంచి పట్టాలు కూడా జారీ చేశారని చెప్పారు. . అప్పటి కొన్ని అనివార్య కారణాలవల్ల ఆగిందని వివరించారు . ఇప్పటి ప్రభుత్వాన్ని కూడా సీఎం కార్యాలయంలో ప్రజావాణిలో ఇట్టి భూమిని ఇల్లు లేని పేద ప్రజలకు పంపిణీ చేయాలని వినతి పత్రం అందజేశామన్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం స్పందించి భూమిని ఎల్లారెడ్డిగూడెం లో ఉన్న ఇల్లు లేని పేద ప్రజలను గుర్తించి ప్లాట్లు పంపిణీ చేసి,ఇల్లు కట్టించి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు దండు రవి, శాఖ కార్యదర్శి దండు నాగరాజు, దండు శంకర్,బొడ్డుపల్లి భాష, బొల్లెదు సైదులు, మాడగొని సైదులు, దండు శంకరయ్య,తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూలో చేరిన భవన నిర్మాణ కార్మికులు

నవతెలంగాణ-మఠంపల్లి

1996 భవన నిర్మాణ కార్మిక చట్టాన్ని పగడ్బందీగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని భవన నిర్మాణ కార్మిక సీఐటీయూ అనుబంధ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీనులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని మంచాతండలో నిర్వహించిన భవన నిర్మాణ కార్మిక సంఘం, సీఐటీయూలో అనేక మంది భవన నిర్మాణ కార్మికులు చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల భవన నిర్మాణ కార్మికులకు అన్యాయం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ వైఖరి మారకుంటే రానున్న రోజులలో రాష్ట్ర వ్యాప్తంగా మరో ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అనంత ప్రకాష్ , రన్ మియా, సంఘం నాయకులు అమరవరపు వెంకటేశ్వర్లు, ధరవత్ నెహ్రూ, వాంకుడోత్ సందీప్, పల్లె నాగమణి, కేతావత్ సక్రు, బానోతు కోటియా, వెంకటేశ్వర్లు, కొండా నాయక్, కపురియా, నాగ మౌలాలి, గోపాల్, విజయ, మగతి, జమ్మ పార్వతి, వీరమ్మ పాల్గొన్నారు.



కలెక్టర్‌ను కలిసిన వేణుగోపాల్ రెడ్డి

నవతెలంగాణ-మఠంపల్లి

ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు తాటికొండ వేణుగోపాల్ రెడ్డి, ప్రముఖ రచయిత విజయార్కెతో కలిసి రాసిన వ్యక్తిత్వ వికాస పుస్తకాలు పీస్ ఆఫ్ మైండ్, ఒత్తిడిని జయించండి పుస్తకాలను మంగళవారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మోటివేషనల్ తరగతులు ఇస్తున్నందుకు, యువతరానికి పనికివచ్చే వ్యక్తిత్వ వికాస రచనలు చేస్తున్నందుకు వేణుగోపాల్ రెడ్డి అభినందించారు.

విద్యార్థులు చదువుతోపాటు సమాజం పట్ల బాధ్యతను కలిగి ఉండాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

విద్యార్థులు చదువుతోపాటు సమాజం పట్ల బాధ్యతను కలిగి ఉండాలని మహాత్మా గాంధీ యూనివర్సిటీ అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ కె. అంజిరెడ్డి అన్నారు.జిల్లా కేంద్రంలోని నీలగిరి డిగ్రీ, పీజీ కళాశాలలో మంగళవారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉండి అంకితభావంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మారం నాగేందర్ రెడ్డి, ఊటుకూరి మధుసూదన్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో ఏఈఓల నిరసన

నవతెలంగాణ-నాంపల్లి



వ్యవసాయ శాఖ చేపట్టదలచిన డిజిటల్ క్రాప్ సర్వేకి వ్యతిరేకంగా మంగళవారం రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ లో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు నల్ల బ్యాడ్జ్ లు ధరించి నిరసన వ్యక్తం చేయటం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ ఇతర రాష్ట్రాలలో డిజిటల్ క్రాప్ సర్వే చేస్తున్న విధంగా మన రాష్ట్రం లో కూడా ప్రైవేటు ఏజెన్సీలతో చేయించాలని ప్రభుత్వాన్ని కోరారు. డిజిటల్ పంట సర్వే లోని ఇబ్బందులు, ఏఈఓ లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరినప్పటికీ ప్రభుత్వం ఎటువంటి పరిష్కారం చూపకుండా అధిక ఒత్తిడి తమపై తెస్తున్నందుకు నిరసనగా నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరు కావడం జరిగిందని తెలిపారు.మండల వ్యవసాయ విస్తరణ అధికారుల నిరసనకు మండల వ్యవసాయ అధికారి పి.మల్లేశం మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు నాంపల్లి సాయి కుమార్, మల్గం గణేష్, మహ్మద్ ముజాహిద్ నాయక్, నవీన్, పావని, జగన్, అనూష పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) గ్రామ శాఖలు ఎన్నిక

నవతెలంగాణ-గరిడేపల్లి

మండల పరిధిలోని పొనుగోడు అబ్బిరెడ్డిగూడెం కట్టవారిగూడెం మంగాపురం కాల్వపల్లి గ్రామాలలో సీపీఐ(ఎం) నూతన కార్యదర్శులుగా ఎన్నికైన గ్రామ శాఖలు గూడెపు లక్ష్మయ్య మండల సైదులు ధరావత్ బుర మార్కబండి వీరస్వామి గుండెబోయిన సముద్రం కమిటీని ఎన్నుకున్నారు. సీపీఐ(ఎం) మహాసభలకు పార్టీ మండల కార్యదర్శి ఎస్కే యాకూబ్ హాజరై మాట్లాడారు. నూతన గ్రామ కార్యదర్శులుగా ఎన్నికైన వారికి మండల కమిటీ తరపున శుభాకాంక్షలు తెలిపారు.



ఉపాధ్యాయులు ఆంగ్లం భాషపై పట్టు సాధించాలి: ఎంఈఓ సలీం షరీఫ్

నవతెలంగాణ-కోదాడ టౌన్

ఉపాధ్యాయులు ఆంగ్లం భాషపై పట్టు సాధించాలని కోదాడ ఎంఈఓ సలీం షరీఫ్ అన్నారు. మంగళవారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో జాలి ఫ్యూచర్స్ ఇన్ ఇంగ్లీష్ శిక్షణ కార్యక్రమ ముగింపు సమావేశంలో మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ, దృష్టి పెట్టి, ప్రాథమిక స్థాయి నుండి ఆంగ్ల భాష బోధన సామర్థ్యాలు మెలుకువలు పూర్తిస్థాయిలో సాధించడానికి సూర్యాపేట జిల్లా లో ప్రత్యేకంగా ఇంగ్లీష్ పొనీటిక్స్, కమ్యూనికేషన్స్ స్కిల్స్ డెవలప్మెంట్, కార్యక్రమాన్ని, ప్రత్యేకంగా రూపొందించిన ప్రింటెడ్ మెటీరియల్ తో ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం హర్షణీయం అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు డి మార్కండేయ , ట్రైనర్ యోగిత, సీఆర్పీ సుజాత శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం ట్రైనర్ యోగితను మండల విద్యాధికారి ఘనంగా సన్మానించారు.

రేపు ఎంజీయూలో వర్క్‌షాప్

రిజిస్ట్రార్ ఆచార్య అలవాల రవి

నవతెలంగాణ -నల్లగొండ ప్రతినిధి

మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం ఆడిట్ సెల్ , (క్రిస్ప్) సెంటర్ ఫర్ రీసర్చ్ ఇన్ స్కీమ్స్ అండ్ పాలసీస్, న్యూ ఢిల్లీ ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయ అధ్యాపకులకు , అనుబంధ కళాశాలల ప్రిన్సిపల్ లకు మూడో తేదీన ఒకరోజు వార్కుషాప్ నిర్వహించానున్నట్లు మంగళవారం ఒక ప్రకటనలో రిజిస్ట్రార్ ఆచార్య అలవాల రవి. తెలిపారు. ఆర్ట్స్ కళాశాల కాన్ఫరెన్స్ హాల్ నందు ఉదయం 10:30 నుండి నిర్వహించే , ఈ కార్యక్రమానికి కళాశాలల ప్రిన్సిపాళ్ళు తప్పకుండా హాజరు కావాలని అయన కోరారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలనిప సిపిఎం జిల్లా కమిటి సభ్యులు కొండేటి శ్రీను.

వక్ఫ్ బోర్డు భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

నవతెలంగాణ-నూతనకల్

వక్ఫ్ బోర్డు (పీర్ల కొట్టం భూమి) భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని వక్ఫ్ బోర్డ్ తహసీల్దార్ అసుదుల్లా ఖాన్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చిల్పకుంట్లలో సర్వే నంబర్ 405, 463 లో గల 10 ఎకరాల 6 గంటల వక్ఫ్ బోర్డ్ భూమిని గుర్తించి సర్వే చేసి హద్దులు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడి సర్వేయర్ వెంకటరెడ్డి ,వక్ఫ్ బోర్డు రెంటల్ కలెక్టర్ పటాన్ జాని, ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఎస్ కె జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.



మిత్రమండలి ఆధ్వర్యంలో ఘన సన్మానం

డాక్టరేట్ అందుకున్న జగినీ ప్రసాద్

నవతెలంగాణ-కోదాడ టౌన్

సమాజ శ్రేయస్సు కోసం స్వచ్చందంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి ఢిల్లీ వరల్డ్ పీస్ ఆఫ్ యునైటెడ్ నేషన్స్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అందుకున్న జగినీ ప్రసాద్ దంపతులను సెవెన్ వండర్స్ మిత్రమండలి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మంగళవారం కోదాడ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో మిత్రమండలి సభ్యులు, ఆర్యవైశ్య పట్టణ ప్రముఖులు కలిసి వారికి అభినందనలు తెలియజేస్తూ శాలువా, మెమొంటో, బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత అనేక ఏళ్లుగా జగని ప్రసాద్ నిస్వార్థంగా సమాజం కోసం స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేస్తున్నారని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సెవెన్ వండర్స్ మిత్ర మండలి సభ్యులు ఆగిర్ మధు, చల్ల అశోక్,యర్ర శ్రీనివాసరావు, బెలిదే అశోక్,సన్నె రామకృష్ణ, అప్పన సతీష్, ఆర్యవైశ్య ప్రముఖులు వంగవీటి రామారావు, గరినే శ్రీధర్,రాయపూడి వెంకటనారాయణ,పైడిమర్రి నారాయణరావు,వాసవి క్లబ్ మెంబర్స్, స్వర్ణ భారతి ట్రస్ట్ సభ్యులు,పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ సంబరాలు

నవతెలంగాణ - దేవరకొండ

దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామంలో ఎం ఎస్ విద్యా మందిర్ పాఠశాలలో మంగళవారం ఘనంగా బతకమ్మ సంబరాలు నిర్వహించారు. నేటి నుంచి తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ సంబరాలు ప్రారంభం కానున్న సందర్భంగా చిన్నపిల్లలు సాంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మలను తయారుచేసి ఆడి పాడి ఆనందించారు. పాఠశాల కరస్పాండెంట్ పోలోజు నరేష్ చారి మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలతో ఆడపిల్లలు ప్రకృతిని పూజించి ఆరాధించే గొప్ప సాంస్కృతి బతుకమ్మ అన్నారు.స్థానిక ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల దేవరకొండ ఆధ్వర్యంలో ముందస్తుగా కళాశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రమావత్ రవి వైస్ ప్రిన్సిపాల్ పృ థు, కే .రేణుక, విద్యార్థిని


చండూరు

విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి: మండల కేంద్రంలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగ ప్రకృతిని ఆరాధించే పెద్ద పండుగని, తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, నాగరికత, సాంప్రదాయాలు ఉట్టిపడేలా జరుపుకునే పూల పండుగే బతుకమ్మ అని అన్నారు. విద్యార్థులు బతుకమ్మలను పెట్టి, బతుకమ్మ పాటలు పాడి, కోలాటాలు ఆడి, నృత్యాలు చేసి బతుకమ్మ పండుగను జరుపుకున్నారు. కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రిన్సిపల్స్ వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రామేశ్వరి ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

చండూరు : స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, విజయ కుమారి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

తిరుమలగిరి సాగర్:

విద్యార్థులకు దసరా సెలవులు ఇస్తున్న నేపథ్యంలో మండల కేంద్రంలోని గ్రేట్ వే స్కూల్ లో ముందస్తు బతుకమ్మ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్.బ్రహ్మాచారి మాట్లాడారు..అంతకుముందు ఎఫ్ ఏ - 2 లో మంచి మార్కులు పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, రాజశేఖర్, సయ్యద్,జానకి రాములు శ్యాంసుందర్ రెడ్డి,బషీర్,మంజుల, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో గల ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల. భవిత కేంద్రం. గ్రీన్ గ్రో. కృష్ణవేణి పాఠశాల లో యాజమాన్యాలు సోమవారం ఎంగిలి పువ్వు బతుకమ్మను ఘనంగా


దేవరకొండ

జరిపారు .ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు గోగికారి మాధవి, కృష్ణవేణి పాఠశాల ప్రిన్సిపాల్ కన్నెబోయిన శ్రీధర్ యాదవ్, గ్రీన్ గ్రో ప్రిన్సిపాల్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి ,ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

శాలిగౌరారం:

మండలంలోని జిల్లా పరిషత్,ప్రాథమిక పాఠశాల్లో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి.పెర్క కొండారం జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాల ల్లో విద్యార్థులు రంగు రంగు పూలను తీసుకువచ్చి బతుకమ్మలను పేర్చి నృత్యాలు చేస్తూ పాటలు పాడుతూ ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మందుల సైదులు,నల్లగొండ రమేష్,వెంకటేశ్వర్లు,అంజయ్య లు విద్యార్థులను ప్రోత్సహిస్తూ వాళ్ళతో కలిసి బతుకమ్మ ఆడారు.ప్రాథమిక పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు చామల నర్సయ్య మాట్లాడుతూ బతుకమ్మ ఈ తెలంగాణ సంస్కృతికి చిహ్నం అని ప్రతి ఒక్కరూ సంస్కృతి సంప్రదాయాన్ని తప్పకుండా పాటించాలని అన్నారు. విద్యార్థులకు బతుకమ్మ పండుగ ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


చిట్యాల

సూర్యాపేట: తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ అని మాజీ మంత్రి, శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం పెత్ర అమావాస్యతో ప్రారంభమయ్యే బతుకమ్మ ఉత్సవాలతో పాటు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే బతుకమ్మ తెలంగాణ ఉద్యమంతో కండాంతరాలకు విస్తరించిందని తెలిపారు. సాధించిన తెలంగాణలో బతుకమ్మను అధికారికంగా నిర్వహింకునేలా చేసిన ఘనత ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కె దక్కుతుందన్నారు. ఆనాటి నుంచే బతుకమ్మ పర్వదినాన్ని అధికారికంగా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. అందులో భాగంగానే ప్రతి బతుకమ్మ పండుగకు రాష్ట్రవ్యాప్తంగా ఆడపడుచులకు పెద్దన్నగా బతుకమ్మ కానుకగా చీరలు పంపిణీ చేసి.. తెలంగాణ మహిళల పట్ల కెసిఆర్ కు ఉన్న ఆదరాభిమానాలను చాటుకున్నారన్న విషయాన్ని గుర్తు చేస్తూ ప్రజలందరికీ ఆయన బతుకమ్మ దేవీ శరన్నవరాత్రోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తోన్న కేంద్రం

నవతెలంగాణ -త్రిపురారం

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా ధారాదత్తం చేయడానికి పూనుకుందని రైతు ,కార్మిక వ్యతిరేక చట్టాలను అమలు చేయడానికి ప్రయత్నిస్తుందని సీపీఐ(ఎం) జిల్లా కమిటి సభ్యులు కొండేటి శ్రీను అన్నారు. మంగళవారం త్రిపురారం లో గ్రామ శాఖ మహాసభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి రోజులు గడుస్తున్నా మూడు గ్యారెంటీలు కూడా అమలు చేయలేకపోయిందన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ నేటికీ పూర్తి చేయలేకపోయారని, అనేకమంది అర్హత కలిగిన రైతులు రుణమాఫీ కాక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కేంద్రంలోని మతతత్వ బిజెపి విధానాలకు వ్యతిరేకంగా, రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు శాఖ కార్యదర్శిగా షేక్ జానీ , ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి దైద శ్రీను , నల్లగొండ నర్సిరెడ్డి,ఎస్కే జానీ,కుందేటి కోటయ్య,నల్లగంటి



లింగమ్మ,వి కాశయ్య,నవనీత,హుస్సేన్ అమ్మ బిక్షం తదితరులు పాల్గొన్నారు.